www.epapersamayam.com APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక — తెలుగు దినపత్రిక

SAMAYAM

www.epapersamayam.com APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 | సంచిక : 205 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 04 ఏప్రిల్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

# అతలాకుతలం

- రాష్ట్రవ్యాప్తంగా దంచికొట్టిన వాన
- వేర్వేరు ఘటనల్లో ఐదుగురి మృతి
- హైదరాబాద్‌లో వాగులుగా మారిన రహదారులు
- అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**సమయం న్యూస్, హైదరాబాద్:** అకాల వర్షం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. గురువారం మధ్యాహ్నం నుంచి ఒక్కసారిగా ఈదురుగాలులతో ప్రారంభమై ఉరుములు, మెరుపులు, పిడుగుపాట్లతో వర్షం విరుచుకుపడటంతో జన జీవనం స్తంభించింది. ఉత్తర, దక్షిణ, మధ్య తెలంగాణల్లో భారీ వర్షం కురిసింది. హైదరాబాద్‌లో దాదాపు అన్ని డివిజన్లలో కురిసిన భారీ వర్షానికి నగర

తరువాయి 2లో





## కంచ గచ్చిబౌలిలో
# తక్షణం పనులు ఆపండి

- మూడు రోజుల్లో 100 ఎకరాల్లో చెట్లు కొట్టేయడమేంటి?
- అనుమతులు, పర్యావరణ మదింపు పత్రాలున్నాయా?
- అక్కడ వన్యప్రాణులతో కూడిన అటవీ ప్రాంతం ఉన్నట్లు ఆధారాలున్నాయి
- సుప్రీంకోర్టు వ్యాఖ్యలు.. సుమోటోగా విచారణ
- గంటల వ్యవధిలో హైకోర్టు రిజిస్ట్రార్‌తో క్షేత్ర పరిశీలన.. అనంతరం స్టే ఉత్తర్వులు

2లో

## 108 గంటల తర్వాత
# ప్రాణాలతో..

మయన్మార్‌లో శిథిలాల నుంచి యువకుడిని కాపాడిన సిబ్బంది



బ్యాంకాక్: భూకంపం సృష్టించిన విలయం కారణంగా సర్వత్రా విషాదం అలముకున్న మయన్మార్‌లో అద్భుతం జరిగింది. దాదాపు 108 గంటలకుపైగా శిథిలాల కింద చిక్కుకుపోయిన 26 ఏళ్ల యువకుడిని సహాయక బృందాలు కాపాడాయి. ఈ మేరకు రాజధాని నగరం నేపిడాలో హోటల్‌లో పనిచేసే నెయింగ్ లిన్‌టున్ గత శుక్రవారం భూకంపం అనంతరం భవనం శిథిలాల కింద చిక్కుకుపోయాడు.

తరువాయి 2లో



## ఎవరినీ
# వదలని ట్రంప్

- పేద నుంచి పెద్ద దేశాలదాకా..
- సుంకాలతో వాణిజ్య యుద్ధానికి తెరలేపిన అమెరికా
- భారత్‌పై 26%.. చైనాపై 34%
- మనపై 27 శాతం అదనంగా పడొచ్చని అంచనా
- ఆర్థిక వ్యవస్థకు దెబ్బని ప్రపంచ దేశాల ధ్వజం

2లో

## హెచ్‌సీయూ వివాదంపై
# మంత్రుల కమిటీ

- సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం
- నేటి నుంచే అన్ని వర్గాలతో కమిటీ చర్చలు

2లో





## రుషికొండ ప్యాలెస్‌తో
# వందల కోట్లు వృథా

- ఆ భవనాలపై వచ్చే నెలలో నిర్ణయం
- పర్యాటకానికి ఇవ్వడానికి అవి పనికిరావు
- మంత్రులు సందర్శించి ఏం చేయాలో చెప్పండి
- పాస్టర్ ప్రవీణ్ మృతిపై ఒక్కో అంశం బయటకొస్తున్నాయి
- బాబాయ్ గొడ్డలి, కోడికత్తిలాగే ప్రభుత్వంపై నిందలేసేలా వైకాపా కుట్రలు
- పోలవరం-బనకచర్ల అనుకున్న సమయంలో పూర్తి చేద్దాం
- మంత్రులతో సీఎం చంద్రబాబు ఇష్టాగోష్ఠిలో చర్చ

2లో

## అహం వద్దు.. 'సుప్రీం' ఆదేశాలు
# అమలు చేయండి

- సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచన

2లో



## మేం అధికారంలోకి రాగానే..
# 400 ఎకరాల్లో అతిపెద్ద ఎకోపార్క్

- హెచ్‌సీయూ విద్యార్థులకు, హైదరాబాద్ వాసులకు బహుమతిగా ఇస్తాం
- కంచ గచ్చిబౌలి భూములు కొనాలనుకునేవారు ముందే ఆలోచించుకోండి
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్




2లో



## మేం ప్రాజెక్టులు తెస్తుంటే
# వైకాపాకు కడుపు మంట

- దుష్ప్రచారం చేసేవారిపై రెడ్‌బుక్
- 'మన ఇల్లు- మన లోకేశ్' కార్యక్రమంలో మంత్రి లోకేశ్

2లో

# హెచ్‌సీయూ వివాదంపై మంత్రుల కమిటీ

**సమయం న్యూస్, హైదరాబాద్:** కంచ గచ్చిబౌలి భూ వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం ముగ్గురు మంత్రులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) ఎగ్జిక్యూటివ్ కమిటీ, విద్యార్థుల ప్రతినిధులు, జాయింట్ యాక్షన్ కమిటీ, సివిల్ సొసైటీ గ్రూపులు సహా భాగస్వాములైన ప్రతి ఒక్కరితో చర్చిస్తుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం రాత్రి ప్రకటించారు. కమిటీలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభ్యులుగా ఉన్నారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి ప్రభుత్వం అప్పగించగా.. అక్కడ అభివృద్ధి పనులకు టీజీఐఐసీ శ్రీకారం చుట్టిన నేపథ్యంలో విద్యార్థులు ఆందోళనలు ప్రారంభించారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే వివరణ ఇచ్చింది. ''1975లో హెచ్‌సీయూకు కంచ గచ్చిబౌలిలో ప్రభుత్వ భూమిని కేటాయించారు. కానీ భూ యాజమాన్య హక్కులు వర్సిటీకి బదిలీ చేయలేదు. రెవెన్యూ, అటవీ రికార్డుల ప్రకారం.. సర్వే నంబరు 25లోని భూమిని ఏనాడూ అటవీ భూమిగా వర్గీకరించలేదు. ఈ భూమి ఎప్పుడూ హెచ్‌సీయూలో అంతర్భాగం కాదు. గతంలో ఉన్న వివాదంపై హైకోర్టు తీర్పు అనంతరం.. ప్రభుత్వం ఆ భూమిని టీజీఐఐసీ అభ్యర్థన మేరకు ఆ సంస్థకు కేటాయించింది. పూర్తిగా ప్రభుత్వానికి చెందిన ఈ భూమిలో భారీ పెట్టుబడులకు అవకాశం కల్పించడం వల్ల సుమారు 5 లక్షల మందికి పైగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని అంచనా'' అని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనిపై భారాస, భాజపా సహా పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు కూడా చేశాయి. దీంతో కేంద్ర అటవీశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని నివేదిక కోరింది. తాజాగా గురువారం సుప్రీంకోర్టు కూడా ఈ భూముల్లో చెట్ల నరికివేత సహా అన్ని పనులను తక్షణం నిలిపివేయాలని ఆదేశించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. వివాద పరిష్కార దిశగా దృష్టి సారించి మంత్రుల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ శుక్రవారం నుంచే వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులతో చర్చలు జరపనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# రుషికొండ ప్యాలెస్‌తో వందల కోట్లు వృథా

(మొదటిపేజీ తరువాయి)

'వైకాపా హయాంలో రూ.వందల కోట్లు వృథా చేస్తూ రుషికొండపై నిర్మించిన ప్యాలెస్ ఇప్పుడు దేనికీ ఉపయోగపడడం లేదు.. అటు పర్యాటకానికీ అనువుగా లేదు. అలాగని ఖాళీగా వదిలేయలేని పరిస్థితి.. దానినెలా వినియోగంలోకి తేవాలనేది వచ్చే నెలలోపు ఒక నిర్ణయం తీసుకుందాం' అని రాష్ట్ర మంత్రిమండలి భావించింది. గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో అధికారులు వెళ్లిపోయాక.. మంత్రులతో సీఎం చంద్రబాబు ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రుషికొండ ప్యాలెస్‌ను ఏం చేద్దామనేదానిపై మంత్రులు పలు ప్రతిపాదనలు చేశారు. 'ఆ భవనాల్లో సుప్రీంకోర్టు బెంచ్ పెట్టాలని కేంద్రాన్ని కోరదాం' అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అనగా.. 'రాష్ట్ర రాజధానిలో అయితే బెంచ్ ఇస్తారేమో కానీ, అక్కడంటే సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించకపోవచ్చు' అని సీఎం అభిప్రాయపడ్డారు. 'డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు ఇవ్వచ్చు' అని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. 'భవనాల చుట్టూ ఉన్న ఖాళీ స్థలాల్లో మరికొన్ని గదులను నిర్మిస్తే ఇలా డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు ఇవ్వచ్చు' అని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అభిప్రాయపడ్డారు. ఇంకొన్ని ప్రతిపాదనలపై చర్చించాక, మంత్రులు, ఎమ్మెల్యేలు రుషికొండ ప్యాలెస్‌ను సందర్శించి దానిని ఏం చేయవచ్చో చెబితే బాగుంటుందని మంత్రిమండలి నిర్ణయించింది. ప్రజలను సందర్శనకు అనుమతించడంపై చర్చ జరగ్గా.. అది సాధ్యపడకపోవచ్చనే భావన వ్యక్తమైంది.

*** మనం చేసిన మంచినే చెప్పుకోలేకపోతున్నాం**

'మన రాష్ట్రంలో వివిధ పథకాల కింద భారీ సంఖ్యలో లబ్ధిదారులకు మేలు చేస్తున్నాం. మన వద్ద లబ్ధిదారుల సంఖ్యతో పోలిస్తే ఇతర రాష్ట్రాల్లోని లబ్ధిదారులు 25 శాతం కూడా ఉండరు. అంత పెద్దమొత్తంలో మంచి చేస్తున్నా దాన్ని మనం ప్రజలకు పూర్తిస్థాయిలో చెప్పుకోలేకపోతున్నాం. మరోవైపు ఏ ఘటన జరిగినా ప్రభుత్వంపై నిందలు మోపుతూ సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారంతో వైకాపా కుట్రలు చేస్తోంది. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి విషయంలో ప్రభుత్వం సరిగా స్పందించి, పద్ధతి ప్రకారం విచారణనూ సాగిస్తోంది. కానీ, ఈ విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వైకాపా వ్యవహరిస్తోంది. ప్రవీణ్ మృతికి సంబంధించిన సీసీ కెమెరాల విజువల్స్‌తో ఒక్కో అంశం బయకొస్తోంది. ఆ మరణం మిస్టరీ ఛేదనలో సీసీ కెమెరాలు కీలకభూమిక పోషిస్తున్నాయి. మనం అప్రమత్తంగా లేకపోతే బాబాయ్‌గొడ్డలి, కోడి కత్తి, గులకరాయి తరహాలోనే అన్నీ మనపైనే వేస్తారు. సామాజిక మాధ్యమాల్లో వక్రీకరణలు, తప్పుడు పోస్టులు పెట్టేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదు' అని సీఎం స్పష్టం చేశారు. అప్రమత్తంగా ఉంటూ కుట్రలను సమర్థంగా తిప్పికొడదామని ఆయన మంత్రులకు చెప్పారు.

*** పోలవరం-బనకచర్లతో తెలంగాణకూ నీళ్లు**

పోలవరంబనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేయాలనేది తన కల అన్న చంద్రబాబు.. లోక్‌సభ సమావేశాల తర్వాత దిల్లీ వెళ్లి దీనిపై చర్చిస్తామని తెలిపారు. కేంద్రం, రాష్ట్రం, ప్రైవేటు భాగస్వామ్యంతో దీన్ని అనుకున్న సమయంలోగా పూర్తి చేయాలని అభిప్రాయపడ్డారు. అవసరమైతే నాగార్జునసాగర్‌లోకి మళ్లించడం ద్వారా తెలంగాణకు కూడా సాగునీరు ఇవ్వొచ్చని సీఎం అన్నారు. దీనిపై చాలాసేపు చర్చ సాగింది.

# కంచ గచ్చిబౌలిలో తక్షణం పనులు ఆపండి

(మొదటిపేజీ తరువాయి)

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చెట్ల తొలగింపు పనులతో పాటు ఆ భూమిలో చెట్ల సంరక్షణ మినహా అన్నిరకాల కార్యకలాపాలను తక్షణం నిలిపేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మూడు రోజుల్లోనే 100 ఎకరాల్లో చెట్లను కొట్టేయడంపై ఆక్షేపణ వ్యక్తం చేసింది. చెట్ల నరికివేతకు అనుమతులు, పర్యావరణ మదింపు పత్రాలు ఉన్నాయా అంటూ నిలదీసింది. అటవీ, పర్యావరణ అంశాలకు సంబంధించిన గోదావర్మన్ తిరుమల్‌పాడ్ కేసులో కోర్టు సహాయకుడి (అమికస్‌క్యూరీ)గా వ్యవహరిస్తున్న సీనియర్ న్యాయవాది పరమేశ్వరన్ కంచ గచ్చిబౌలి భూముల్లో జరుగుతున్న చెట్ల నరికివేత పనులపై పత్రికల్లో వచ్చిన కథనాలను గురువారం ఉదయం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ముందు ప్రస్తావించారు. దీంతో న్యాయమూర్తి జస్టిస్ గవాయి స్పందించి.. తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి మధ్యాహ్నం 3.30 గంటలలోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సాయంత్రం కోర్టు పనివేళల ముగింపు సమయంలో హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికను పరిశీలించిన అనంతరం పై విధంగా ఆదేశించారు. ''హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదిక, ఫొటోలు అక్కడున్న ఆందోళనకర పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. దాదాపు 100 ఎకరాలను ధ్వంసం చేయడానికి పెద్దసంఖ్యలో భారీ యంత్రాలను మోహరించారు. ఆ ప్రాంతంలో కొన్ని నెమళ్లు, జింకలు, పక్షులు కనిపించినట్లు నివేదికలో ఉంది. అక్కడ వన్యప్రాణులతో కూడిన అటవీప్రాంతం ఉందనడానికి ఇది ప్రాథమిక ఆధారం. దట్టమైన అటవీప్రాంతంలో చెరువు, దాని పక్కన జింకలు ఉన్నాయని నివేదికలో పేర్కొన్నారు. అందుకే మేం ఇది సుమోటోగా స్వీకరించడానికి తగిన కేసు అని భావించి ఇందులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా చేర్చాం. ఈ కేసులోని అన్ని కోణాలతో రిట్ పిటిషన్ తయారు చేయమని అమికస్‌క్యూరీకి విజ్ఞప్తి చేశాం. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ నెల 16వ తేదీలోపు అఫిడవిట్ దాఖలు చేయాలి'' అని స్టే ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రిజిస్ట్రార్ తన నివేదికతోపాటు జతపరిచిన ఫొటోలను చూపుతూ ''ఇది చాలా తీవ్రమైన విషయం. మేం అన్ని కార్యకలాపాలపై స్టే విధిస్తున్నాం. ఆ స్థలంలో తదుపరి చెట్లు కొట్టేయడం కానీ, ఇతరత్రా పనులు కానీ చేపట్టకూడదు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడానికి వీల్లేదు'' అని జస్టిస్ గవాయి ఆదేశించారు. ఈ ఉత్తర్వులను తూచా తప్పకుండా అమలు చేయకపోతే అందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ బదులిస్తూ.. ''ఇప్పటివరకు ఉన్న సమాచారం ప్రకారం ఈ 400 ఎకరాల భూమిని ఎన్నడూ అటవీప్రాంతంగా ప్రకటించలేదు'' అన్నారు. అందుకు జస్టిస్ గవాయి స్పందిస్తూ.. ''అటవీ ప్రాంతమా? కాదా? అన్నది మరిచిపొండి.. చెట్లు కొట్టడానికి అనుమతులు తీసుకున్నారా?'' అని అడిగారు. అక్కడ చెరువు ఉందంటే అది నీటిప్రవాహ ప్రాంతం అయి ఉండొచ్చని పేర్కొన్నారు. ఎంత పెద్దవారైనా చట్టానికి అతీతులు కాదని స్పష్టం చేశారు. దీనికి గౌరవ్ అగర్వాల్ బదులిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈ కేసుకు సంబంధించిన అన్ని వివరాలనూ సంపూర్ణంగా సమర్పించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. తాము దాఖలు చేసే అఫిడవిట్‌లో అన్ని విషయాలూ వివరిస్తామని పేర్కొన్నారు.

# మేం అధికారంలోకి రాగానే.. 400 ఎకరాల్లో అతిపెద్ద ఎకోపార్క్

**సమయం న్యూస్, హైదరాబాద్:** భారాస అధికారంలోకి వచ్చిన తర్వాత కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో.. తెలంగాణలోనే అతిపెద్ద ఎకోపార్క్‌ను ఏర్పాటుచేస్తామని, ఇది తమ అధినేత కేసీఆర్ నిర్ణయమని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఆ పార్క్‌ను హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) విద్యార్థులకు, గ్రేటర్ హైదరాబాద్‌లో తమను ఏకపక్షంగా గెలిపించిన నగర ప్రజలకు బహుమతిగా అందజేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు విని ఎవరైనా ఆ భూములను కొనుగోలుచేస్తే.. తమ ప్రభుత్వం రాగానే వెంటనే వాటిని వెనక్కి తీసుకుంటుందని, ఇప్పుడు భూములు కొనాలనుకునేవారు ముందే ఆలోచించుకోవాలని.. తర్వాత తమను అనొద్దని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ''రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రియల్‌ఎస్టేట్ విస్తరణ కాంక్షతో పనిచేస్తోంది. మేం మాత్రం భవిష్యత్ తరాల కోసం ఆలోచిస్తున్నాం. దిల్లీలో మాదిరిగా మాస్కులు పెట్టుకోవాల్సిన దుస్థితి హైదరాబాద్‌లో రావద్దనే దూరదృష్టితో ఈ 400 ఎకరాల్లో పచ్చదనాన్ని పరిరక్షించాలనేది మా నిర్ణయం. ప్రభుత్వం ఇప్పటికైనా వెనక్కి తగ్గకపోతే.. హైదరాబాద్ ప్రజలతోపాటు పెద్దఎత్తున మా పార్టీ కార్యకర్తలం, ప్రజాప్రతినిధులందరం హెచ్‌సీయూకి తరలివెళ్తాం. ఈ పోరాటంలో కలిసివచ్చే పర్యావరణవేత్తలకు అండగా ఉంటాం. పది రోజులుగా విద్యార్థులు పోరాడుతుంటే.. కనీసం వారితో చర్చలు జరపడానికి కూడా ఈ ప్రభుత్వం ముందుకు రావడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న ప్రజాపాలనలో ప్రజాస్వామ్య స్ఫూర్తి అణువంతైనా లేదు. ప్రజల సొమ్ముకు ముఖ్యమంత్రి ధర్మకర్త మాత్రమే. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని.. సీఎం మానవతాదృక్పథంతో ఆలోచించాలి. హెచ్‌సీయూలో చదువుకుంటున్న ఇతర రాష్ట్రాల విద్యార్థులకున్నంత ప్రేమలో సీఎం రేవంత్‌రెడ్డికి ఇసుమంతైనా ఉందా? ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికల అమలుకు ఫ్యూచర్‌సిటీలో 14 వేల ఎకరాలు అందుబాటులో ఉండగా.. హెచ్‌సీయూలోని 400 ఎకరాలను ఎందుకు ధ్వంసం చేస్తున్నారు? కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే 270 కోట్ల మొక్కలను నాటి హరితవిప్లవాన్ని సృష్టించాం. పర్యావరణ పరిరక్షణలో, పచ్చదనం పెంపులో దేశంలోనే తెలంగాణను నంబర్‌వన్‌గా నిలిపాం. ఈ విషయాలపై భారత ప్రభుత్వం ఇచ్చిన నివేదికలను కేంద్ర మంత్రి బండి సంజయ్ చదువుకోవాలి. ఎస్‌ఆర్‌డీపీలో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు కట్టడానికి మా ప్రభుత్వ హయాంలో పిలిచిన టెండర్లను ప్రజల నిరసనలతో రద్దుచేశాం. ఇది మా ప్రభుత్వ ప్రజాస్వామిక లక్షణం'' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# అతలాకుతలం

**సమయం న్యూస్, హైదరాబాద్:** అకాల వర్షం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. గురువారం మధ్యాహ్నం నుంచి ఒక్కసారిగా ఈదురుగాలులతో ప్రారంభమై ఉరుములు, మెరుపులు, పిడుగుపాట్లతో వర్షం విరుచుకుపడటంతో జన జీవనం స్తంభించింది. ఉత్తర, దక్షిణ, మధ్య తెలంగాణల్లో భారీ వర్షం కురిసింది. హైదరాబాద్‌లో దాదాపు అన్ని డివిజన్లలో కురిసిన భారీ వర్షానికి నగర జీవనం అస్తవ్యస్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా పిడుగుపాట్లు, గోడకూలిన ఘటనల్లో ఐదుగురు మృతి చెందారు.

**నడి వేసవిలో వణికిన హైదరాబాద్**

భారీ వర్షం హైదరాబాద్‌ను ముంచెత్తింది. ఎల్బీనగర్ నుంచి మొదలు పంజాగుట్ట, అమీర్‌పేట.. ఉప్పల్ నుంచి తార్నాక, సికింద్రాబాద్.. నారాయణగూడ నుంచి రాష్ట్ర సచివాలయం, ఖైరతాబాద్ ప్రాంతాల్లో వరద నీటితో రహదారులు వాగుల్లా మారాయి. వాహనాల రాకపోకలు గంటలతరబడి నిలిచిపోయాయి. ఖైరతాబాద్, ఆనందనగర్, దిల్‌సుఖ్‌నగర్, రామ్‌నగర్‌లలో పలుచోట్ల చెట్లు కూలాయి. కొన్ని చోట్ల కార్లపై పడగా.. లోపల ఉన్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. చెట్ల కొమ్మలు విరిగి పడడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు దెబ్బతిన్నాయి. మలక్‌పేట్ ఆర్‌యూబీ నడుములోతు నీటితో నిండింది. పలు వాహనాలు వరదలో చిక్కుకున్నాయి. సికింద్రాబాద్ అడ్డగుట్ట బస్తీలో మురుగునీటి కాలువ పొంగిపొర్లడంతో ఇళ్లలోకి నీరు చేరింది. ఖైరతాబాద్ చౌరస్తా వద్ద బుల్కాపూర్ నాలా రహదారిని ముంచెత్తింది. కూడలిలో ఓ చెట్టు నేల కూలింది. ఉప్పల్ చౌరస్తా నుంచి రామంతపూర్ వైపు పలు ప్రాంతాల్లో రోడ్డుపై నీరు నిలిచి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. రెండు గంటల పాటు వర్షం కురవడంతో నగరమంతా ట్రాఫిక్ సమస్య తలెత్తింది. ద్విచక్ర వాహనదారులు వర్షంలో తడుస్తూ, చలికి వణుకుతూ నరకాన్ని చవిచూశారు.

# ఎవరినీ వదలని ట్రంప్

వాషింగ్టన్: ఆ దేశం.. ఈ దేశం అని లేదు. పేద దేశాలనీ చూడలేదు.. పెద్ద దేశాలనూ వదల్లేదు.. భాగస్వాములనూ బాదేశారు.. తమతో వాణిజ్యలావాదేవీలున్న దేశాలన్నింటిపైనా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల ఢంకా మోగించారు. అమెరికాకు దిగుమతయ్యే ప్రతి వస్తువుపైనా కనిష్ఠంగా 10% నుంచి గరిష్ఠంగా 49శాతందాకా సుంకాలను విధించారు. మన దేశంపై 26శాతంతో విరుచుకుపడ్డారు. చైనాపై 34% బాదేశారు. ఐరోపా దేశాలపై 20% విధించారు. ఈ సుంకాల విధింపుపై ప్రపంచ దేశాలన్నీ మండిపడ్డాయి. శ్వేతసౌధంలో బుధవారం సాయంత్రం మీడియా సమావేశంలో ట్రంప్.. సుంకాలను ప్రకటించారు. ఆ వెంటనే కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఆయా దేశాలపై జాలితోనే తమపై విధిస్తున్న వాటిలో సగం సుంకాలనే అమలు చేస్తున్నామన్నారు. వీటిని రాయితీ టారిఫ్‌లుగా పేర్కొన్నారు. దక్షిణాసియా దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలను విధించారు. వీటిలో వియత్నాం, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్, కంబోడియా తదితర దేశాలున్నాయి.

**'స్వదేశీ తయారీని ప్రోత్సహించడానికే..'**

అమెరికా మరింత ఎదగడానికి అవకాశం వచ్చింది. సుంకాల ప్రకటనతో స్థానికంగా మళ్లీ పెద్ద ఎత్తున ఉద్యోగాలొస్తాయి. కంపెనీలు తిరిగి వెనక్కి వస్తాయి. విదేశీ మార్కెట్లకు ద్వారాలు తెరుస్తాం. అమెరికాలో పోటీతత్వం పెరిగి సరసమైన ధరల్లో వస్తువులు లభిస్తాయి. దీంతో అమెరికాకు స్వర్ణయుగం వస్తుంది. దశాబ్దాలుగా వాణిజ్య అడ్డంకులను అమెరికా తొలగిస్తూ వచ్చింది. కానీ పలు దేశాలు అమెరికా ఉత్పత్తులపై భారీ సుంకాలను విధిస్తూ వచ్చాయి' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. తనకు మోదీ గొప్ప స్నేహితుడని ట్రంప్ తెలిపారు. అయితే అమెరికాతో భారత్ సరైన విధంగా వ్యవహరించడం లేదని వ్యాఖ్యానించారు. 52 శాతం సుంకాలను విధిస్తోందని పేర్కొన్నారు. వాణిజ్య విషయానికి వచ్చినప్పుడు కొన్నిసార్లు స్నేహితుడు సైతం శత్రువు కంటే ప్రమాదకరమని ట్రంప్ వ్యాఖ్యానించారు. అంటార్కిటికా దీవులపైనా ట్రంప్ సుంకాలను ప్రకటించారు. జన సంచారం లేని దీవులపైనా ఆయన సుంకాలు విధించడం చర్చనీయాంశంగా మారింది. ఆస్ట్రేలియా నియంత్రణలోని హియర్డ్, మెక్‌డొనాల్డ్ ఐలాండ్‌లపై ట్రంప్ 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ట్రంప్ సుంకాల బాదుడుతో ప్రపంచ మార్కెట్లన్నీ పడిపోయాయి.

# మేం ప్రాజెక్టులు తెస్తుంటే వైకాపాకు కడుపు మంట

**సమయం న్యూస్, తాడేపల్లి :** చట్టాలు ఉల్లంఘించిన వారితోపాటు ప్రభుత్వ ప్రాజెక్టులపై దుష్ప్రచారం చేసేవారికి రెడ్‌బుక్ వర్తిస్తుందని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. కనిగిరి నియోజకవర్గం నుంచి 35 వేల మంది ప్రజలు పొట్టచేత పట్టుకుని దేశవ్యాప్తంగా వలస వెళుతున్నారని, పాదయాత్ర సమయంలో ఆ ప్రాంతంలో వలసలు నివారిస్తానని ఇచ్చిన హామీ మేరకు అక్కడ రిలయన్స్ సీబీజీ తొలి ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కరవు ప్రాంతంలో యువతకు ఉపాధి కల్పించేందుకు ఇలాంటి ప్రాజెక్టులు తీసుకొస్తుంటే వైకాపా నాయకులకు కడుపుమంట ఎందుకని ప్రశ్నించారు. ఈ దుష్ప్రచారానికి ముగింపు పలికేందుకు అటువంటి వారిని రెడ్‌బుక్‌లోకి ఎక్కిస్తానని సభలో చెప్పానన్నారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలో 'మన ఇల్లు మన లోకేశ్.. పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో గురువారం లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ రెడ్‌బుక్ పేరు చెప్పగానే వైకాపా నాయకులు బెంబేలెత్తిపోతున్నారన్నారు. ఇప్పటికే ఒకరికి గుండెపోటు, మరొకరు స్నానాల గదిలో పడి చేయి విరిగిందన్నారు.

**ఫ్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే..**

విజనరీ చంద్రబాబుకు, ఫ్రిజనరీ జగన్‌కు ఎంతో తేడా ఉందని లోకేశ్ వ్యాఖ్యానించారు. 'తల్లికి, చెల్లికి న్యాయం చేయలేనివారు కూడా మాకు చెబుతారా? ఫ్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే ఉంటాయి. తప్పు చేశారు కాబట్టే ఆయన ధైర్యంగా ప్రజల్లో తిరగలేకపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవర్నీ కలవని ఆయనకు.. ప్రతిపక్షంలోకి వెళ్లాక కనీసం వాళ్ల పార్టీ కార్యకర్తలను కలిసేందుకూ సమయం లేదు' అని జగన్‌ను ఎద్దేవా చేశారు. అభివృద్ధి, సంక్షేమంలో తమతో పోటీపడలేక కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని.. పాస్టర్ ప్రవీణ్ మరణంపై జరుగుతున్న దుష్ప్రచారమే ఇందుకు ఉదాహరణ అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా దర్యాప్తు చేస్తోందని, తప్పు చేసిన వారిని ఎవర్నీ వదిలేది లేదని స్పష్టం చేశారు.

# 108 గంటల తర్వాత ప్రాణాలతో..

(మొదటిపేజీ తరువాయి)

బుధవారం సహాయక బృందాలు ఎండోస్కోపీకి ఉపయోగించే కెమెరాను శిథిలాల్లోకి పంపి చూడగా.. ఓ వ్యక్తి కదులుతున్నట్లు కనిపించింది. వెంటనే వారు కూలిన భవనం స్లాబ్‌కు పెద్ద రంధ్రం చేసి.. నెయింగ్‌ను కాపాడారు. మరోవైపు, మయన్మార్‌లో భూకంప మృతుల సంఖ్య 3,085కు

# అహం వద్దు.. 'సుప్రీం' ఆదేశాలు అమలు చేయండి

దిల్లీ: కంచ గచ్చిబౌలి భూమిలో చేపట్టిన కార్యకలాపాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులను స్వాగతిస్తున్నట్లు కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ప్రకటించారు. ''కంచ గచ్చిబౌలి ప్రాంతంలో అటవీసంపదను నష్టపరిచే ప్రయత్నం జరుగుతోందని సుప్రీంకోర్టు విస్పష్టంగా చెప్పింది. ఒక చెట్టును నరికేందుకే అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితుల్లో ఇంత పెద్దమొత్తంలో చెట్లను తొలగించేందుకు పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? అని ప్రశ్నించింది. జీవవైవిధ్యం కళ్లముందు కనబడుతున్నప్పటికీ చెట్ల నరికివేత కొనసాగించడంపై విస్మయం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు ఈ అటవీసంపద విధ్వంసాన్ని గురువారం ఉదయమే సుమోటోగా తీసుకున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దాన్ని పట్టించుకోకుండా చెట్ల నరికివేతను కొనసాగించడం దురదృష్టకరం. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం తన ఆలోచనను మార్చుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యక్తిగత అహాన్ని పక్కనపెట్టి సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలి. పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని కాపాడుకునేందుకు ఆందోళన చేపట్టగా.. అరెస్టు చేసిన విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలి'' అని కిషన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మరోవైపు భాజపా ఎంపీ రఘునందన్‌రావు విలేకర్లతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఇదంతా విద్యార్థులు సాధించిన విజయమేనని పేర్కొన్నారు.



## తహసిల్దార్ కార్యాలయంలో దొడ్డి కొమరయ్య 98వ జయంతోత్సవం

**బోధన్ డివిజన్, సాలూర మండలం, 3 ఏప్రిల్ (సమయం న్యూస్):** సాలూరు మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయంలో గురువారం రోజున దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతోత్సవమును ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భూమి భుక్తి విముక్తి కోసం పోరాడిన తొలి తెలంగాణ అమరుడు దొడ్డి కొమరయ్య, రజాకార్లకు, పెత్తందారులకు, జమీందారులకు వ్యతిరేకంగా రైతుల కోసం పోరాడి నటువంటి వ్యక్తి దొడ్డి కొమరయ్య అని అన్నారు. ఇట్టి కార్యక్రమములో సాలురా తహసిల్దార్ శశి భూషణ్, పిఎసిఎస్ చైర్మన్ అల్లే జనార్ధన్, మందర్న గ్రామ మాజీ సర్పంచ్ రావుబాగంగాధర్, సహకార సంఘం అధ్యక్షులు దేవరావు, బోధన్ మండల కురుమ సంఘ అధ్యక్షులు మేడి రవి, సంఘం సభ్యులు శంకర్, సాయిలు, భూమన్న, వెంకట్, పటేల్, ప్రకాష్, శివకుమార్, శివకాంత్, మేత్రి పిరాజీ, సురేష్, నవీన్, సాయిలు, కురుమ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న
# రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

* **నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**
* **జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**
* **జిల్లా గ్రంధాల శాఖ చైర్మన్ సుహాసిని రెడ్డి**



**వెల్దుర్తి ఏప్రిల్ 3, సమయం న్యూస్ :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి లు భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య స్థిరత్వానికి పునాది కాగా, బీజేపీ ప్రభుత్వం దీన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు.ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా బీజేపీ పాలన కొనసాగుతోందని, రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మోదీ ప్రభుత్వం పై భారత దేశవ్యాప్తంగా ప్రజలు గట్టిగా స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. ఇటీవల కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, కాంగ్రెస్ పార్టీ దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" నినాదంతో ముందడుగు వేస్తోందని తెలియజేశారు.రాహుల్ గాంధీ "భారత్ జోడో యాత్ర" ద్వారా సమానత్వం, సౌభ్రాతృత్వం పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన విషయాన్ని వారు ప్రస్తావించారు. గత పదేళ్లుగా రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీని పై దేశ ప్రజలు ఒకటుగా నిలబడి పోరాడాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ నెలలో పాదయాత్ర ద్వారా గ్రామస్థాయిలో ప్రజలను మరింత చైతన్యవంతం చేస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ మార్గదర్శకంలో, కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు.సమావేశం అనంతరం నాయకులు, కార్యకర్తలు "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" ప్రతిజ్ఞ చేసి, రాజ్యాంగ పరిరక్షణకు తమ అంకితభావాన్ని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి వెల్దుర్తి వైస్ మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి శేఖా గౌడ్ అంజా గౌడ్ దుర్గ శంకర్ గౌడ్ ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం వెల్దుర్తి పట్టణ అధ్యక్షులు ఆవు సూల మల్లేశం చారి పోతరాజు కుమార్ నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# అధ్వానంగా తయారైన ప్రగడపల్లి రోడ్డు


ఫైల్ ఫోటో ఆచనపల్లి చౌరస్తా నుండి ప్రగడపల్లి రోడ్డు

**బోధన్. 3 ఏప్రిల్. సమయం న్యూస్ :** బోధన్ పట్టణంలోని ఆచనపల్లి చౌరస్తా నుండి ప్రగడపల్లి వెళ్లే రోడ్డు గత రెండు సంవత్సరాలుగా అధ్వానంగా తయారయింది. చౌరస్తా నుంచి కిలోమీటర్ దూరంలో నేషనల్ హైవే బైపాస్ రోడ్డు రడీ అయిపోవచ్చింది. కానీ ఈ రోడ్డు గురించి పట్టించుకునే నాధుడు. గత వర్షాకాలం మోకాళ్లలో గోతులతో ప్రజలు తిరగడానికి కూడా అవకాశం లేకుండా. తయారు అయినది. ఇటీవల కాలంలో ఆ గోతుల్లో దొడ్డు కంకరు మట్టి వేసి మమ అనిపించారు. కానీ ఆ రోడ్డు మీద బస్సులు గాని లారీలు గాని వెళ్ళిన తర్వాత విపరీతమైన దుమ్ముతో రోడ్డుపై జనాలకి చుట్టు పక్కల ఇల్లు వాళ్లకి చాలా ఇబ్బందికరంగా మారింది. ఆ దుమ్ము వలన కళ్లజబ్బులతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. నేషనల్ హైవేస్ వాళ్ళని అడిగితే. ఆ రోడ్డు మాకు సంబంధం లేదు అని అంటున్నారు. ఆర్ అండ్ బి వాళ్ళు బడ్జెట్ శాంక్షన్ కాలేదు అంటున్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అదే రోడ్లో నెలకు రెండు మూడు సార్లు ప్రజా ప్రతినిధి. మరియు పెద్ద పెద్ద రాజకీయ నాయకులు. వెళ్లి వస్తుంటారు . కానీ ఎవరికి పట్టినట్టుగా మొద్దు నిద్రలో ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆ రోడ్డు గురించి ఆలోచించాలని ప్రజలు కోరు తున్నారు.



**సుభాష్ నగర్ 130 డివిజన్ గంప బస్తి రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మాషాల్లా హోటల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సురేశ్ రెడ్డి గారు, డివిజన్ BRS పార్టీ అధ్యక్షులు పోలె శ్రీకాంత్ గారు. కార్యక్రమంలో హోటల్ నిర్వాహకులు నసీరుద్దీన్, సయ్యాద్ రాఫియుద్దీన్ స్థానిక నాయకులు ఇస్మాయిల్ , కోయ శ్రీనివాస్, దుర్గారావు, నిస్సార్, ముక్రం, మంజూర్, నజీర్, ఇక్రమ్, ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.**

**- కుత్బుల్లాపూర్. 3 ఏప్రిల్ (సమయం న్యూస్)**

# డంపింగ్ యార్డ్ ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

**: బొంతపల్లి, వీరన్న గూడెం రైతుల డిమాండ్**



గుమ్మడిదల, ఏప్రిల్ 3 (సమయం న్యూస్) : గుమ్మడిదల మండలం నల్లవల్లి పంచాయతీ ప్యారానగర్ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిరసిస్తూ గుమ్మడిదలలో రైతు జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 58వ రోజుకు చేరుకున్నాయి. రిలే నిరాహార దీక్షలో బొంతపల్లి, వీరన్న గూడెం రైతు సంఘం ప్రతినిధులు పాల్గొని సంఘీభావం తెలిపారు. రైతు సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతుల బాగు కోసం ఈ డంపింగ్ యార్డు ను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డు రద్దు చేసేవరకు మా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు సురభి నాగేందర్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, తులసీదాసు, జేఏసీ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, సంజీవరెడ్డి, పొచుగారి మోహన్ రెడ్డి, శంకర్, గోపాల్, యాదగిరి, సత్యనారాయణ, రమణరెడ్డి, మంద భాస్కర్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు రాజు, గణేశ్, మహేష్ గౌడ్, రాహుల్ రెడ్డి, వీరేశం, శివుడు, సహదేవ్, యాదగిరి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పేపర్ పరిశ్రమలో అగ్నిప్రమాదం

* **గుమ్మడిదల మండలం మాంబాపూర్ లో అర్ధరాత్రి ఘటన**

**గుమ్మడిదల, ఏప్రిల్ 3 (సమయం న్యూస్) :** గుమ్మడిదల మండలం మాంబాపూర్ గ్రామంలోని తిరుమల అయిల్చేం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో గురువారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంభవించింది. పరిశ్రమలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లుగా స్థానికులు తెలిపారు. దీంతో పేపర్ మెటీరియల్ ఉన్న గోదాంలో ఒకసారిగా మంటలు చెలరేగాయి. పేపర్ మెటీరియల్ మంటలు అంటుకోవడంతో దాదాపు మూడు గంటల పాటు మంటలు ఎగిసిపడ్డాయి. అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్లతో, స్థానికులు నీళ్ల ట్యాంకర్లతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ పరిశ్రమ భద్రతాపరమైన ప్రమాణాలను పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీస్ లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

* **విద్యార్థిని విద్యార్థులకు పట్టాల పంపిణీ..**
* **ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు..**




కరీంనగర్, ఏప్రిల్ 3 (సమయం న్యూస్) : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని లోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ఏజీఎం రాజు గ్రాడ్యుయేషన్ డే అనేది విద్యార్థులకు ఒక మరుపురాని జ్ఞాపకంగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఇప్పటివరకు ప్రైమరీ విద్యను అభ్యసించి ఉన్నత తరగతికి వెళ్తున్నారని, గ్రాడ్యుయేషన్ డే అనేది జీవితంలో మరపురాని ఘట్టమన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని క్రమశిక్షణతో ముందుకెళ్లాలని సూచించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలు అత్యుత్తమ విద్యా బోధనకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నాయని తెలిపారు. ఇంటికి వచ్చిన తర్వాత పిల్లల చదువుపై తల్లిదండ్రులు కొంత సమయం కేటాయించాలని సూచించారు. పిల్లలు ఇంటికి వచ్చిన తర్వాత వారేం చదువుతున్నారో తల్లిదండ్రులు గమనించాలన్నారు. తద్వారా విద్యార్థులు చదువులో అత్యుత్తమంగా రాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు. గ్రాడ్యుయేషన్ డే అనేది సహజంగా డిగ్రీ పట్టా పొందిన వారికి ఏర్పాటు చేస్తారనీ, కానీ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ఈ గ్రాడ్యుయేషన్ డే అనేది యూకేజీ నుంచి ఒకటో తరగతికి వెళ్లే విద్యార్థులకు అదేవిధంగా ఐదవ తరగతి నుండి ఆరో తరగతికి వెళ్లే విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఒక మరుపురాని అనుభవంగా ఉండాలని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఐదో తరగతి విద్యార్థులు అందరికీ పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్ ప్రవీణ్, డీన్ కృష్ణ, తిరుపతి, ప్రైమరీ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, నూరి ఇంచార్జ్ మమత, కృష్ణవేణి, ఏవో జ్యోతి, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రహదారి లో మురుగు కాలువ నిర్మాణం

* **పనులు ఆపేయాలని గ్రామస్తుల ఆందోళన**



**జిన్నారం, ఏప్రిల్ 3 (సమయం న్యూస్) :** జిన్నారం పంచాయతీ పెద్దమ్మ గూడెం గ్రామంలోని వాటర్ ట్యాంక్ దగ్గర నుంచి వేసే భూగర్భ మురుగు కాలువ రహదారికి అనుకోని వేస్తున్నారని గ్రామస్తులు గురువారం ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సరైంది కాదని పనులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. రోడ్డులో, మురుగు కాలువ పైప్ లైన్ వేస్తుండడంతో రాక పోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. అధికారులు స్పందించి పనులను నిలిపేసి కాలువను పక్క నుంచి వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రాల వెంకటేష్ యాదవ్, ఏరంతగారి అంతయ్య యాదవ్, ఎల్లేష్ యాదవ్, బాబు యాదవ్, రాజు యాదవ్, తదితరులు ఉన్నారు.

www.epapersamayam.com
APTEL/2006/18267
సమయం
www.samayamdaily.net



## సంపాదకీయం

# హద్దుల్లో ఉంటూ.. పాలన సాగించాలి!

ప్రజాసంక్షేమం, అభివృద్ధి గాలికి పోయింది. ఎవరు అధికారంలో ఉన్నా తమకు అనుకూలమైన పనులు నెరవేర్చుకోవడంలో బిజీగా ఉన్నారు. అన్నీ రాజకీయాల చుట్టే తిరుగుతున్నాయి. ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీం తీర్పు రిజర్వ్ చేసింది. ఏం తీర్పు రాబోతోందో అన్నది సర్వత్రా ఉత్కంఠగా ఉంది. గతంలో ఉన్నట్లుగానే చట్టాలు ఉన్నాయని, కొత్తగా ఉప ఎన్నికలు రావడానికి అవకాశం లేదని సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వ్యాఖ్యలు చేశారు. దీనిపైనా సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. సిఎంకు నియంత్రణ లేదా అని ప్రశ్నించింది. అంటే నేతలు ఏం మాట్లాడుతున్నారో వారికి అర్థం కావడం లేదు. ఇకపోతే బిసి రిజర్వేషన్లపై ఢల్లీ వేదికగా మొత్తం ప్రభుత్వమే తరలి వెళ్లి ధర్నా చేసింది. సిఎం రేవంత్ సహా మంత్రులు, కాంగ్రెస్ పరివారం వెళ్లింది. నిజానికి ఇదంతా ఓ పద్దతి ప్రకారం జరగాల్సిన వ్యవహారం. రాజ్యాంగ విలువలు, నిబంధనలతో కూడుకున్న విషయం. దీనిపై తేల్చండి అంటూ..ఢల్లీకి వెళ్లారు. ధర్మయుద్ధం అంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడారు. కాంగ్రెస్ తాను ఇచ్చిన,ఇస్తున్న హామీలకు కేంద్రాన్ని బాధ్యులుగా చేసి విమర్శలు చేయడం సరికాదు. ఇకపోతే హైదరాబాద్‌కు ధీటుగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రకటించారు. అక్కడ పరిశ్రమలు, ఐటి సంస్థలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. మరి కొత్తగా ఇప్పుడు వివాదంలోకి వచ్చిన 400 ఎకరాల్లో ఐటి పార్కులు అభివృద్ధి చేస్తామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చెప్పడం దారుణం కాక మరోటి కాదు. ఓ వైపు ఆందోళనలు జరుగు తున్నా, సుప్రీం విచారణ చేస్తున్నా ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించడంలో పాలకులు విఫలం అవుతున్నారు. నిజానికి ఈ 400 ఎకరాలను అర్జంటుగా అమ్మి డబ్బులు చేసుకోవాలన్న ఆత్రుత పాలకుల్లో ఉంది. ఇకపోతే బిఆర్‌ఎస్ నేతలు గత పాపాలను వదిలి కొత్తగా కాంగ్రెస్ మాత్రమే పాపాలు చేస్తున్నదన్న రీతిలో తెగ రెచ్చిపోయి మాట్లాడుతున్నారు. దీంతో తమ పాపాల తాలూకు వాసనలు రాకుండా చూసుకోవాలన్న పనిలో పడ్డారు. అందుకే విపక్ష బిఆర్‌ఎస్ తాను చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతోంది. గతంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడడంతో ఎదురుదాడి మంత్రం ప్రయోగిస్తోంది. తామంతా సుద్దపూసలం అన్నట్లుగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు పాడిరదే పాటగా పాడుతున్నారు. ఓ వైపు దర్యాప్తు సంస్థలు ఒక్కో అవినీతి పుట్టను తవ్వి పెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్, ప్రాజెక్టల కుంభకోణాలు,అవినీతి, ధరణి ఇలా ఒక్కటేమిటి అనేక రకాలుగా అవినీతి చెదను గుర్తించారు. వారి పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని విమర్శలు వచ్చాయి. గతంలో కరెంట్, మంచినీళ్లు, సాగునీటి ఆందోళనలను పత్రికల్లో రాకుండా, సోషల్ మీడియాలో రాకుండా మేనేజ్ చేసిన ఘనులు వీరు. ఏదైనా వార్త వస్తే విలేకర్లపై కేసులు పెట్టారు.ఈ క్రమంలో గతంలో, ఇప్పుడు అందరినీ కలుపుకుని అవినీతికి పాల్పడ్డ చెదపురుగులను ఏరిపారేయాల్సిందే. అలాగే రాజకీయంగా వారిని ఎండగట్టాల్సిందే. ప్రజలు నేరుగా బాధితులు కనుక ..ఈ విషయంలో ప్రజలే తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ.. ముందుకు సాగాలి. ప్రజాప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి అసలుసిసలు కృషి చేయాలి. ఇంటాబయట విమర్శలను ఎదుర్కొంటున్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిజాయితీగా ముందుకు సాగాలి. కఠినంగా వ్యవహరించడం కూడా అలవర్చుకోవాలి. నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హామీలను అమలు చేసేలా వ్యూహాలను అమలు చేసుకోవాలి. ఉచిత పథకాలకు పాతరేయాలి. సన్న బియ్యం ఇస్తున్నామని చంకలు గుద్దుకోకుండా..అర్హులకు అదీ ధరలు పెంచి ఇవ్వాలి. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు కూడా నిజాలు గుర్తించి మసలుకోవాలి. ఎందుకంటే కాంగ్రెస్ ఓ జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. కాంగ్రెస్‌లో స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించే అవకాశం ఉండదు. సీనియర్లు కావచ్చు.. జూనియర్లు కావచ్చు...పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ట పెరేందుకు అవసరమైన మేరకు మాత్రమే నడుచుకుంటే తప్ప మున్ముందు కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధించలేదు. బీఆర్‌ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు తేడా అన్నది పనుల్లో చూపాలి. ప్రాంతీయ పార్టీ కావడం వల్ల అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేకుండా నిరంకుశంగా పదేళ్లు పాలించారు. పదేళ్లలో ఏం చేశారో ఇప్పుడు చూస్తున్నాం. కరువు వచ్చిందంటే కాంగ్రెస్ తెచ్చిందని బుర్రలేని మాటలు మాట్లాడుతున్నారు. ఇది రైతులు కూడా అర్థం చేసుకోగలరు. సిఎం రేవంత్ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. బిఆర్‌ఎస్ అవినీతిని ఎండగట్టడమే పాలన కాదు. పనులు కూడా చేస్తూ పోవాలని గుర్తించాలి. ఎపిలో జరుగుతున్న అభివృద్ధి పనుల వేగాన్ని గుర్తించాలి. చంద్రబాబు ప్రజల సంక్షేమం కోరి ముందుకు అడుగేస్తున్నారు. పెండిరగ్ పనుల్లో వేగం పెంచారు. ఇచ్చినహామీలను అమలు చేస్తూనే ఇవ్వని అనేకానేక పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే ప్రయత్నాలు చేపట్టారు. సాగు,తాగునీటి రంగాలను చక్కదిద్దే ప్రయత్నాలను ముమ్మరం చేశారు.వేగంగా సమస్యల పరిష్కారానికి చర్యలకు పూనుకుంటున్నారు. ఈ క్రమంలో వచ్చే వర్షాకాలం నాటికి నీటి నిల్వలు పెంచడం, సాగునీటి రంగాన్ని ఆధునీక రించడం వంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.

## సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన
# జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ సుహాసిని రెడ్డి

వెల్దుర్తి ఏప్రిల్ 3, సమయం న్యూస్: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏప్రిల్ ఒకటి నుండి రేషన్ దుకాణాలలో సన్న బియ్యం తెల్ల రేషన్ కార్డు ఉన్న అర్హుల నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తాననీ చెప్పినటువంటి మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని గురువారం నాడు మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పలింగాపూర్ గ్రామం లోని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ సువాసిని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పరిపాలనలో రేషన్ దుకాణాలకు దొడ్డు బియ్యం వచ్చేవని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే ప్రతి ఒక్క రేషన్ దుకాణాల ద్వారా నిరుపేద



రైతులు కూడా సన్న బియ్యం ఉచితంగా అందించాలనే ఉద్దేశంతోనే ఏప్రిల్ 1వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి రేషన్ దుకాణాలకు సన్న బియ్యం సరఫరా చేయడం జరిగిందని అందులోని భాగంగా గురువారం నాడు రేషన్ దుకాణాలలో సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు తెల్ల రేషన్ కార్డు అర్హులందరికీ కుటుంబ సభ్యులలో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియాన్ని అందించడం జరుగుతుందని రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులు అందరూ వినియోగించుకోవాలని వారు తెలిపారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి వాగ్దానాలను ఒకటిగా నెరవేర్చి వీధిలోనే ఉన్నారని ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తే తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మే విధంగా లేరని గత ప్రభుత్వం బి ఆర్ ఎస్ 10 సంవత్సరాల పాలనలో కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని త్వరలోనే కొత్త రేషన్ కార్డులు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంతవరకు తెలంగాణ రాష్ట్ర నిరుపేద ప్రజలకు సన్నబియ్యాన్ని సరఫరా చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ , జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి, వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి,వెల్దుర్తి మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్, వెల్దుర్తి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఫిషర్ మెన్ తలారి మల్లేశం,గుత్తి సుదర్శన్, రేషన్ షాప్ డీలర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు
# ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలం

* **కళ్యాణ లక్ష్మి చెక్కులపై నిర్లక్ష్యం**
* **రామంతాపూర్ లో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి**

**వెల్దుర్తి ఏప్రిల్ 3,సమయం న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని కళ్యాణ లక్ష్మి చెక్కులలో కూడా నిర్లక్ష్యం అని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి విమర్శిం చారు, మెదక్ జిల్లా మాసాయిపేట మండలం రామంతపూర్ గ్రామం లో గురువారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం మాసాయిపేటలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన నేటికీ ఎక్కడ పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదని, ఎకరాకు 15 వేలు, రైతు భరోసా ఇస్తామని ఐదు ఎకరాల లోపు వారికి కేవలం 12000 మాత్రమే ఇచ్చారని అన్నారు. మహిళలకు 2500 జీవనభృతి చెల్లిస్తామని నేటికీ ప్రారంభించలేదని, ఉచిత గ్యాస్ సిలిండర్ సరఫరా ఎక్కడ అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆమె మండిపడ్డారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఐయి 16 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు స్థానిక ఎన్నికలు నిర్వహించుకోవడం తో గ్రామాలలో ప్రత్యేక అధికారుల నియమించడంతో వారికి ఉన్నటువంటి ఉద్యోగరీత ఇబ్బందు లే కాకుండా గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను తీర్చలేని పరిస్థితులను ఎదుర్కోవడమే కాకుండా గ్రామ అభివృద్ధి చేయలేని పరిస్థితులు గ్రామపంచాయతీ నిధులు



సరిగా లేకపోవడంతో కూడా గ్రామంలో ఉన్నటువంటి మురికి కాలువలు క్రిమికర కీటకాలతో గ్రామప్రజలకు లేని పోనీ అనారోగ్యాలకు గురి అవ్వడమే కాకుండా 16నెలల కాంగ్రెస్ పరిపాలనలో ఏ ఒక్క గ్రామంలో కూడా సరైన అభివృద్ధి చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం వారు ఇచ్చినటువంటి వాగ్దానాలు నెరవేర్చే ప్రయత్నంలోనే ఉండాలని లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాసాయిపేట తాజా మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచ్ నాగరాజు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# గజ్వేల్ లో భారీ వర్షం.. పలుచోట్ల వడగండ్లు, పంటల నష్టం

* **జాలిగామలో గోడకూలి వ్యక్తి మృతి**
* **తడిసిన పొద్దు తిరుగుడు ధాన్యం**

గజ్వేల్, మార్చి 3: గజ్వేల్ డివిజన్ పరిధిలో పలు మండలాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం సమయంలో దాదాపు రెండు గంటల పాటు బలమైన ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన వర్షం కురవడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. బలమైన గాలులు వేయడంతో గంటన్నర పాటు ప్రజల రాకపోకలు స్తంభించాయి. కొన్నిచోట్ల గుడిసెలు, కోళ్ల ఫారాలు కూలి ఆస్తి నష్టం సంభవించింది. జాలిగామలో ఒక ప్రైవేటు గోదాం లో పనులు చేస్తున్న గజ్వేల్ కు చెందిన ఎలక్ట్రీషియన్ హిమ్మత్ ఖాన్(52) గోడ కూలి అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గజ్వేల్ మండలం తో పాటు మర్కుక్ మండలంలోని పలుచోట్ల వడగండ్లు పడి పంటలకు నష్టం వాటిల్లింది. గజ్వేల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో మార్క్ఫెడ్ నిర్వహిస్తున్న పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రం లోని పొద్దు తిరుగుడు ధాన్యం వర్షానికి తడిసిపోయింది.





పది రోజులుగా తాము తీసుకువచ్చిన పంట కొనుగోలు కేంద్రంలోనే ఉందని, తూకం వేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే జగదేవపూర్, దౌల్తాబాద్, రాయపోల్,కుకునూరుపల్లి కొండపాక, వర్గల్,ములుగు మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామంలో లింగాల శ్రీనివాస్ గౌడ్ కు చెందిన కోళ్ల ఫారం గాలివానతో కూలిపోగా మాజీ వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్ కోళ్ల ఫారం ని పరిశీలించి శ్రీనివాస్ గౌడ్ ను పరామర్శించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ కోళ్ల ఫారం ని పరిశీలించి పంచనామ చేశారు.

# భారీ వర్షంతో అధికారులను అప్రమత్తం చేసిన జలమండలి ఎండీ

* **హాట్‌స్పాట్లపై దృష్టి పెట్టాలని ఆదేశం.**
* **మ్యాన్‌హోళ్ల మూతలు తెరవొద్దని ప్రజలకు వినతి.**
* **రంగంలోకి ఈఆర్‌టీ బృందాలు.**

**అంబర్ పేట, ఏప్రిల్ 3, సమయం న్యూస్:** నగరంలో కురిసిన భారీ వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఈఆర్‌టీ బృందాలు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్ల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, డీప్ మ్యాన్‌హోళ్ల దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా చూడాలని ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ, పోలీస్ శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్ మూతలను తెరవకూడదని ఆయన సూచించారు. ఇతర వివరాలకు జలమండలి కస్టమేర్ కేర్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ను

# ప్రారంభించిన సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ చైర్మన్

**బోధన్, 3 ఏప్రిల్, (సమయం న్యూస్) :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య స్థిరత్వాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తుందని అందులో భాగంగా ఏఐసీసీ పిలుపుమేరకు అటు దేశ వ్యాప్తంగా, ఇటు రాష్ట్ర పీసీసీ ఆదేశాల మేరకు "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" నినాదంతో ముందడుగు వేస్తూ కార్యక్రమం చేపట్టింది. నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణ గౌడ్ నేతృత్వంలో కార్యక్రమం గురువారం రోజున ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆచన్ పల్లిలోనీ భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ మహాత్మా గాంధీ విగ్రహాలకు



పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పాదయాత్ర ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతరాజ్యాంగం ప్రపంచంలోఅతిపెద్ద ప్రజాస్వామ్య లిఖిత రాజ్యాంగమని, బిజెపి ప్రభుత్వం పలు సవరణల పేరుతో మార్పు కై ప్రయత్నిస్తుందని, యోచిస్తుందని, భారతదేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా బిజెపి పాలన కొనసాగుతుందని, గత పది సంవత్సరాలుగా రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను ప్రజలందరూ ప్రశ్నించాలని, దీని కోసం దేశ ప్రజలు ఒకటిగా సంఘటితమై నిలబడి పోరాడాలని అన్నారు. అందుకొరకు ఏఐసిసి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఏప్రిల్ నెలలో పాదయాత్ర ద్వారా గ్రామస్థాయిలలో ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, కార్యకర్తలు "జై బాపు, జై భీమ్ జై సంవిధాన్" ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పాషా మోహినిద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్ చారి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, మాజీ సర్పంచ్లు బట్టు సాయిలు, వీర భద్రరావు, సీనియర్ నాయకులు తూము శరత్ రెడ్డి, అంకు దామోదర్ రెడ్డి, మీర్ నజీర్ అలీ (డబ్బు), కలీం, తల్లారి నవీన్, కర్నే హనుమంతరావు తదితర కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన మహిళా మృతదేహం లభ్యం



నర్సాపూర్ ఏప్రిల్ 3, సమయం న్యూస్ : నర్సాపూర్ పట్టణ సమీపములో మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారి శ్రీ సద్గురు రెస్టారెంట్ ముందు ఉన్న అడవి ప్రాంత ప్రాంతంలో గురువారం కుళ్ళిపోయిన స్థితిలో మహిళా మృతి దేహం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మార్చి 25 తేదీన తప్పిపోయిన జైరాం తండాకు చెందిన మెగావత్ భుజాలి (52) గా కుటుంబ సభ్యుల సహాయంతో భుజాలి గా గుర్తించారు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాపు చేయడం జరుగుతుందని ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై లింగం తెలిపారు



## ఆసుపత్రినీ ఆకస్మిక తనిఖీ నిర్వహించిన డిసిహెచ్

**బోధన్, 3 ఏప్రిల్, (సమయం న్యూస్) :** బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని డి సి హెచ్ శ్రీనివాస్ గురువారంనాడు ఆకస్మిక తనిఖీ చేసి ఆసుపత్రిలో నెలకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలకు గల కారణాలను ఆరాతీశారు. పలు రిజిస్టర్లను పరిశీలించారు. డాక్టర్ల పనితీరుని రోగులను అడిగి తెలుసుకున్నారు. చిన్నపిల్లల వార్డులను, ప్రసూతి వార్డులను పరిశీలించి, సరైన వైద్యం అందించాలని సూచనలు చేశారు. ఆసుపత్రిలో రోగులకు స్ట్రక్చర్లు, వీల్ చైర్స్ తదితరవి అందుబాటులో లేక పోవడం, డెలివరీ కేసులను నిజామాబాద్ కు రిఫర్ చేయడం వంటి అంశాలపై, సిబ్బంది పనితీరుపై



చర్చించడం జరిగింది. వైద్యులు, సిబ్బంది తమ తమ సమయ వేళల్లో ఆస్పత్రిలో అందుబాటులో ఉండాలని సూచించారు. అలాగే ఆసుపత్రిలో సిబ్బంది పనితీరు విషయమై పలు మార్పు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీసీహెచ్ శ్రీనివాస్ తో పాటు ఆసుపత్రి సూపర్డెంట్ రాహుల్, డాక్టర్లు రహీం, సుమంత్, స్రవంతి, తదితరులు ఉన్నారు.

# ఎండు గంజాయి, నాటు తుపాకి స్వాధీనం

- **వ్యక్తి అరెస్టు, రిమాండ్**
- **పరారీలో మరో ఇద్దరు**

గుమ్మడిదల, ఏప్రిల్ 3 (సమయం న్యూస్) : పరిశ్రమలో కార్మికులుగా పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులు అధిక డబ్బు సంపాదన కోసం మరో వ్యక్తితో కలిసి గంజాయి అమ్మకాలకు అలవాటుపడ్డారు. ఇందుకోసం వారు అద్దెకు ఉంటున్న ఇంట్లో చిన్న పాటి వ్యవస్థనే ఏర్పాటు చేసుకున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అద్దెకు ఉంటున్న ఇంట్లో తనిఖీలు చేసి గంజాయి, నాటు తుపాకి ని స్వాదీనం చేసుకున్నారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలను జిన్నారం సీఐ నయీమొద్దీన్ గురువారం సాయంత్రం గుమ్మడిదల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



వెల్లడించారు. బీహార్ రాష్ట్రానికి చెందిన భూపేంద్ర కుమార్ శర్మ, మిథున్ ఆరు సంవత్సరాల క్రితం ఉపాధి కోసం దోమడుగు గ్రామానికి వచ్చి బొంతపల్లి పారిశ్రామిక వాడలోని శ్యామ్ పిస్టన్స్ పరిశ్రమలో కార్మికులుగా పనిచేస్తున్నారు. వచ్చే జీతం సరిపోక ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో భూపేందర్ కుమార్ శర్మ , మిథున్ లు అప్పుడప్పుడు బీహార్ నుంచి ఎండు గంజాయిని తీసుకువచ్చి చిన్న చిన్న ప్యాకెట్లలో పెట్టి ఇక్కడ అమ్మి డబ్బు సంపాదించేవారు. గంజాయి అమ్మే క్రమంలో ఎవరైనా అడ్డువస్తే వారిని బెదిరించడానికి గత అక్టోబర్ నెలలో భూపేంద్ర కుమార్ శర్మ బీహార్ నుంచి ఒక తపంచాను కొనుగోలు చేసి దోమడుగు లోని తన గదిలో దాచాడు. మిథున్ ఇటీవల బీహార్ వెళ్లి రైలులో ఎండు గంజాయిని తీసుకువచ్చి భూపేంద్ర కుమార్ శర్మకు ఇవ్వగా దానిని తన గదిలో భద్రపరిచాడు. కాగా విశ్వసనీయంగా వచ్చిన సమాచారం మేరకు గురువారం గుమ్మడిదల ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి దోమడుగు గ్రామంలోని భూపేంద్ర కుమార్ శర్మ ఉండే గదిని తనిఖీ చేయగా 930 గ్రాములు ఎండు గంజాయి, ఒక తపంచా నాటు తపాకి, గంజాయిని ప్యాకింగ్ చేయడానికి వాడే మిషన్, హీటింగ్ మిషన్, గంజాయి రవాణాకు ఉపయోగించే బైకును, అతని సెల్ ఫోన్ ను స్వాదీనం చేసుకున్నారు. భూపేందర్ కుమార్ ను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు సీఐ నయీముద్దీన్ తెలిపారు. మిథున్ తో పాటు రోహిత్ అనే మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**నిజామాబాద్, ఏప్రిల్ 03 (సమయం న్యూస్):** వర్ని మండలం జాకోరా, జలాల్పూర్ గ్రామాలలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. రైతుల నుండి ధాన్యం సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించి, కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో సన్నరకం, దొడ్డురకం ధాన్యాన్ని సేకరించారు, ట్రక్ షీట్స్ వచ్చాయా, బిల్ టాగ్ అయ్యిందా, కొత్త గన్నీ బ్యాగులు అందాయా అని ఆరా తీశారు. గత ఏడాది ఇదే సీజన్ లో ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు, ఈసారి రైతులు ఎన్ని బస్తాల ధాన్యం తరలించేందుకు అవకాశం ఉంది అని కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నుండి వివరాలు సేకరించారు. కొనుగోలు కేంద్రాలకు కాకుండా రైతులు ఎవరైనా ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యం విక్రయిస్తున్నారా? అని కలెక్టర్ ప్రశ్నించగా, అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉండడంతో కొంతమంది



రైతులు ధాన్యం తడిచిపోతుందనే ఉద్దేశ్యంతో పచ్చి ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారని, అత్యధిక మంది కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తెస్తున్నారని స్థానిక అధికారులు సమాధానం ఇచ్చారు. తేమ కొలిచే యంత్రం ద్వారా ధాన్యం తేమ శాతాన్ని, క్యాలిపర్ సహాయంతో ధాన్యం నిర్ణీత కొలతలతో కూడి ఉన్నదా లేదా అని స్వయంగా పరిశీలించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా, సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని, అన్ని కేంద్రాలకు అవసరమైన మేర తూకం యంత్రాలను సమకూర్చాలని, గన్నీ బ్యాగుల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం నిల్వలను వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించేందుకు సకాలంలో లారీలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ లో నమోదు చేయాలని అన్నారు. తరుగు, కోతలు వంటి వాటికి ఆస్కారం లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని, ఏ దశలోనూ రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. కాగా, రోడ్లపై పెద్ద ఎత్తున ధాన్యం ఆరబెట్టడాన్ని గమనించిన కలెక్టర్, అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం, కుప్పలుగా చేసి నిలువ ఉంచడం వల్ల ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఖాళీ స్థలాలు, మైదాన ప్రాంతాలలో ధాన్యం ఆరబెట్టుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఒకవేళ ఖాళీ స్థలాలు అందుబాటులో లేని పక్షంలో, ధాన్యం కోతలు పూర్తయిన వరి చేలను ధాన్యం ఆరబెట్టుకునేందుకు వినియోగించుకునేలా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## రేషన్ దుకాణాలలో స్టాక్ వివరాల పట్టికను విధిగా ప్రదర్శించాలి

- **కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

నిజామాబాద్, ఏప్రిల్ 03 : (సమయం న్యూస్) చౌక ధరల దుకాణాలలో స్టాక్ వివరాలతో కూడిన పట్టికను విధిగా ప్రదర్శించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. గురువారం ఆయన వర్ని మండలం జలాల్పూర్ గ్రామంలోని 8 వ నెంబర్ రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. మొత్తం ఎన్ని కుటుంబాలు ఆహార భద్రతా కార్డులు కలిగి ఉన్నాయి, ఇప్పటివరకు ఎంతమందికి బియ్యం పంపిణీ పూర్తయ్యింది, ఇంకా ఎంతమందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాల గురించి రేషన్ డీలర్ కాశీరాంను ప్రశ్నించి, స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. రేషన్ షాపులోని బియ్యం నిల్వలు, వాటి నాణ్యతను పరిశీలించారు. స్టాక్ వివరాల పట్టిక కనిపించకపోవడంతో కలెక్టర్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేద కుటుంబాల వారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్న నేపథ్యంలో పారదర్శకత కోసం రేషన్ దుకాణాలలో తప్పనిసరిగా స్టాక్ వివరాల పట్టికను ప్రదర్శించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ షాపులలో విధిగా దీనిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని తన వెంట ఉన్న డీఎస్ఓ అరవింద్ రెడ్డిని ఆదేశించారు. ఆయా షాపులకు ఎంత పరిమాణంలో బియ్యం నిల్వలు కేటాయించబడినాయి, ఎంత మంది కార్డులు కలిగి ఉన్నారు, ఎంత మందికి బియ్యం పంపిణీ పూర్తయ్యింది, ఇంకనూ ఎంత పరిమాణంలో బియ్యం స్టాక్ మిగిలి ఉంది తదితర అన్ని వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించేలా చూడాలన్నారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు, అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, స్థానిక అధికారులు ఉన్నారు.

# నీటి కొరత లేకుండా బోర్ వెల్స్ మరమ్మత్తులు చేయండి

- **మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్**

గురువారం మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ వాటర్ వర్క్స్ అధికారులతో శివపురి లోగల తన కార్యాలయంలో సమావేశామయ్యారు. ఈ సందర్భంగా బోర్ వెల్ రేపైర్స్, భూగర్భ మురిగి నీటి వ్యవస్థ పై సమీక్ష చేసారు. తదనంతరం అధికారులతో కలిసి ఓల్డ్ మల్కాజ్గిరి లో పాడై పోయిన బోర్ లను పరిశీలించడం జరిగింది. త్వరిత గతిన వాటిని బాగు చెయ్యాలని అధికారులని కోరడం జరిగింది. అదే విధంగా బస్తీ వాసులతో మాట్లాడుతూ బోర్ లు పాడై పోకుండా జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. రానున్న వేసవి లో నీటి సమస్యలు పెరగనున్నాయని, జాగ్రత్త గా వాడటం ద్వారానే దీన్ని అధిగామించచ్చు అన్నారు. ఈ కార్యక్రమం ఏ. ఈ నవీన్, పరమేష్, ధనుజయ్, బీజేపీ అధికార ప్రతినిధి సునీల్ యాదవ్, డివిజన కార్యదర్శి రవి, జిల్లా కోశాధికారి ప్రభు గుప్త,శ్రీకాంత్, తదువమ్మా, సంతోష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## వాతావరణ శాఖ హెచ్చరికలతో అప్రమత్తమైన హైడ్రా

* **యుద్ధప్రాతిపదికన చెట్ల తొలగింపు**

హైదరాబాద్, ఏప్రిల్ 03: * ఈదురు గాలులతో పాటు వర్షానికి నేలకొరిగిన చెట్లను హైడ్రా DRF బృందాలు యుద్ధ ప్రాతిపదికన తొలగించాయి.

* పలుచోట్ల వరద నీరు నిలిచిపోగా తొలగించి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు .
* వృక్షాలు పడిన ప్రాంతాలను, నీరు నిలిచిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు నేరుగా పరిశీలించారు.
* ఖైరతాబాద్ సోమాజిగూడ RTA కార్యాలయానికి చేరువలో రోడ్డుకు అడ్డంగా పడిన వృక్షాన్ని 40 నిమిషాల్లో అక్కడి drf బృందాలు తొలగించాయి.
* సైదాబాద్ స్టేట్ బ్యాంక్ కాలనీ, బషీర్బాగ్, నెక్లెస్ రోడ్డు, ముషీరాబాద్, అసెంబ్లీ రోడ్డు, బంజారాహిల్స్ తదితర ప్రాంతాలలో కూడా రోడ్డుకు అడ్డంగా పడిన వృక్షాలను తొలగించాయి.
* ఓల్డ్ అల్వాల్, ఎల్ బీ న గర్, బేగంపేట, మాదాపూర్, మేహిదిపట్నం లోని NMDC వద్ద మోకాళ్లకు పైగా నిలిచిపోయిన వరద నీటిని హైడ్రా DRF బృందాలు తొలగించాయి.





## ఆందోల్ లో సన్న బియ్యం పంపిణీ నీ ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకంలో భాగంగా ఆందోల్ జోగిపేట కేంద్రం లోని మార్కెట్ గంజ్ లో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సన్న బియ్యం ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ... ప్రజా పంపిణీ వ్యవస్థలో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇండ్లను, ఇండ్ల స్థలాలను అందజేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల 85 లక్షల మంది లబ్ధిదారులకు ఒక కోటి 81 లక్షల 696 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని ప్రతి కుటుంబం లోని సభ్యులకి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. సంగారెడ్డి జిల్లాలోని 846 చౌక ధరల దుకాణాల ద్వారా 3లక్షల 78, 728 తెల్ల రేషన్ కార్డులు, అందులో 26, వేల 115 అంత్యోదయ కార్డులు, 100 అన్నపూర్ణ కార్డుల ద్వారా 12 లక్షల 32,274 మంది సభ్యులకు సన్న బియ్యం పంపిణీ ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి వెల్లడించారు. ఆహార భద్రత కార్డులోని ప్రతి ఒక్క కుటుంబ సభ్యులకి ఆరు కిలోల చొప్పున, అంత్యోదయ కార్డు ఒక్కంటికి 35 కిలోలు చొప్పున, అన్నపూర్ణ కార్డు ఒక్కంటికి 10 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులందరికి నాణ్యమైన బియ్యాన్ని అందజేస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ మాధురి, RDO పాండు , మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, అంబదాసు, నియోజకవర్గ నాయకులు సురేందర్ గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్నాం

* **షేక్ అక్బర్ మలక్పేట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి**

బిజెపి ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లును తాము వ్యతిరేకిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే షేక్ అక్బర్ అన్నారు. వక్ఫ్ భూములు అంటే భగవంతునికి చెందిన భూములనీ అవి ముస్లింలోని పేద వారికి సహాయపడే విధంగా మత పెద్దలు వాటిపై నిర్ణయాలు తీసుకుంటారని అలాంటి వాటిపై చట్టసభల్లో బిల్లులు పెట్టి లాక్కోవడం అన్యాయమని అన్నారు. వక్ఫ్ బిల్లును ముస్లిం సమాజం మొత్తం ఖండిస్తున్నదని అన్నారు. ఇప్పటికైనా బిజెపి పార్టీ తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు.

## 180 రోజులు పూర్తయిన స్పెషల్ డ్రైవ్!

* **3185 కిలోమీటర్ల పైపులైన్, 2.50 లక్షల మ్యాన్ హోళ్లలో డీ-సిల్టింగ్ పనులు**
* **సమష్టి కృషి వల్లే మంచి ఫలితాలన్న ఎండీ అశోక్ రెడ్డి**

సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ హైదరాబాద్, ఇంకుడు గుంతల నిర్మాణమే లక్ష్యంగా జలమండలి చేపట్టిన 90 రోజులు స్పెషల్ డ్రైవ్ రెండో విడత పూర్తయింది. గాంధీ జయంతిన గౌరవ నీయులైన ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఈ డ్రైవ్ ప్రారంభమైంది. ఈ స్పెషల్ డ్రైవ్ డిసెంబర్ 31 నాడు పూర్తికావడం.. విజయవంతం కావడంతో.. సీఎం రేవంత్ రెడ్డి జలమండలి అధికారులు, సిబ్బందిని అభినందించి.. ఈ 90 రోజుల్లో మంచి ఫలితాలు రావడంతో ఈ డ్రైవ్ ను మరో 90 రోజులు పొడిగించాలని ఆదేశించారు. ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంపై ఆయన ఆనందం వ్యక్తం చేసి..వర్షాకాలం నాటికి సీవరేజ్ పైపులైన్లు, మ్యాన్ హోళ్లలో వ్యర్థాలు లేకుండా చూడాలని పేర్కొన్నారు. అప్పటి నుంచి మార్చి 30 నాటికి నగరంలోని ప్రాంతాల్లో నిర్విరామంగా డీసిల్టింగ్ పనులు నిర్వహించారు. అక్టోబర్ 2 నుండి మార్చి 30 నాటికి మొత్తం 180 రోజులు డీ సిల్టింగ్ పనులు చేపట్టారు.



ఫలితంగా ఇప్పటి వరకు ఈ డ్రైవ్ ద్వారా 24,146 ప్రాంతాల్లో 3,185 కిలో మీటర్ల సీవరేజ్ పైపులైన్, 2.50 లక్షల మ్యాన్ హోళ్లలో డీసిల్టింగ్ పనులు పూర్తి చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ ఫలితంగా రోజూ వచ్చే సీవరేజ్ ఫిర్యాదులు 20 నుంచి 30 శాతానికి తగ్గాయి. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ స్పెషల్ డ్రైవ్ ను ప్రారంభించామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ విజయవంతం కావడంలో జలమండలి అధికారులు, సిబ్బంది కృషి ఎంతో ఉందని కొనియాడారు. అందరి సమష్టికష్టం వల్లే ఇది సాధ్యమైందన్నారు. రాబోయే రోజుల్లో ఇంతకు మించి సామర్థ్యంతో కష్టపడతామని చెప్పారు. ఇదే స్ఫూర్తి తో జున్ నాటకీ మిగతా మాన్ హోల్ ళ్లు కూడా డీ సిల్టింగ్ పూర్తి చేయాలని సూచించారు.

* **రోజూ వారీ పర్యవేక్షణకు డాష్ బోర్డ్:**

స్పెషల్ డ్రైవ్ పనుల్ని రోజూవారీగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక డాష్ బోర్డ్ ఏర్పాటు చేశారు. సీవరేజ్ ఓవర్ ఫ్లో, కలుషిత నీరు, రోడ్లపై సిల్ట్ తదితర వాటిపై ఎంసీసీకి వచ్చే ఫిర్యాదులను ఆయా క్యాన్ నంబర్లను జీపీఎస్ ఆధారంగా గూగుల్ మ్యాప్ లో నమోదు చేశారు. ఈ నమోదు ఒక్కో ప్రాంతంలో ఎన్ని సార్లు ఫిర్యాదులు అందినవి, ఎన్నిసార్లు పరిష్కరించిన వివరాలను ఆ మ్యాప్ లో ఒక బబుల్ (బుడగ) లా కనిపించేలాగా ఏర్పాటు చేశారు. వచ్చిన ఫిర్యాదుల సంఖ్యను బట్టి.. ఆ బబుల్ పరిమాణం మారేలా ఏర్పాటు చేశారు. దీని వల్ల సమస్య తీవ్రతను బట్టి దాన్ని పరిష్కరించారు. ఇదే కాకుండా.. అలాగే ఈ డాష్ బోర్డును ఇప్పటి వరకు శుభ్రం చేసిన పైపు లైన్ల పొడవు, మ్యాన్ హోళ్ల సంఖ్య వివరాలు ఫొటోలతో సహా.. అప్ లోడ్ చేసేలా రూపకల్పన చేశానరు. సిల్ట్ కార్టింగ్ వాహనాలు తిరిగే ప్రాంతాలు జీపీఎస్ సహకారంతో తెలుసుకునే వెసులుబాటు కల్పించామని చెప్పారు. ఎక్కడైనా కొత్త పైపులైన్ల నిర్మాణ ప్రతిపాదనను సైతం నమోదు చేసేలా రూపొందించినట్లు పేర్కొన్నారు. అన్ని రకాల రిపోర్టులను తయారు చేసి, వాటిని విశ్లేషించుకునే సౌకర్యం సైతం కల్పించారు.

* **మూడేళ్ల ఫిర్యాదుల విశ్లేషణ:**

ఈ స్పెషల్ డ్రైవ్ పకడ్బందీగా అమలు చేసేందుకు గత మూడేళ్లలో వచ్చిన సీవరేజ్ ఫిర్యాదుల్ని విశ్లేషించారు. ప్రధానంగా వినియోగదారుల ఇళ్లల్లో చోకేజీ, రోడ్లపై సీవరేజ్ ఓవర్ ఫ్లో సమస్యల్ని గుర్తించారు. రోజూ వచ్చే ఫిర్యాదుల్లో 60 శాతం ఇవే రావడంతో వాటిపై దృష్టి సారించి పరిష్కరించారు.



## వాహన మరమ్మత్తు ల్లో జాప్యం పై మేయర్ ఆగ్రహం

* **బాల సముద్రం లోని వెహికల్ షెడ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మేయర్...**
* **వాహన మరమ్మత్తు నిర్వహణ రిజిస్టర్ పరిశీలన..**

వరంగల్ కార్పొరేషన్ ఏప్రిల్ 03 (సమయం న్యూస్) : చెత్త తరలింపు వాహన మరమ్మత్తు లో జాప్యం పై నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. హన్మకొండ లోని బాల సముద్రం లో గల వెహికల్ షెడ్ ను మేయర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి వాహన మరమ్మత్తులకు చెందిన రిజిస్టర్ ను పరిశీలించి నిర్వహణ తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా మేయర్ చెత్త తరలింపు కు సంబంధించి ఎన్ని స్వచ్ఛ ఆటో లు పెద్ద వాహనాలు మరమ్మత్తులకు గురయ్యాయి? ఎన్ని రిపేరింగ్ లు చేయించారు వంటి విషయాలను ఇంజనీరింగ్ అధికారులను అడుగగా 19 స్వచ్ఛ ఆటో లు 8 పెద్ద వాహనాలు మరమ్మత్తులకు పంపించినట్లు తెలిపారు. 2 నెల ల కాలం పాటు వాహనాల కు మరమత్తులు చేయకుండా జాప్యం చేయడం వల్ల శానిటేషన్ కుంటుపడుతుందని సుదీర్ఘ కాలం వాహనాలకు మరమత్తులు చెయ్యకుండ పెండింగ్ లో ఉంచడం సరికాదని అన్నారు.ఈ సందర్భం గా షెడ్ లో వాహనాలకు మరమత్తులు నిర్వహించే సిబ్బంది మేయర్ కు సమస్యలను వివరిస్తూ వాహనాలకు పంక్చర్లు చేసే క్రమం లో టైర్లు విప్పినపుడు చేతులకు రక్షణ కవచాలు లేనందున గాయాలు అవుతున్నాయని మేయర్ దృష్టికి తీసుకురాగా సిబ్బందికి వెంటనే గ్లోజు లు అందజేసి ప్రమాదాలు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ చంద్ర ఈ ఈ మహేందర్ డి ఈ శివానంద్ ఏ ఈ లు ఫణికుమార్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సాంస్కృతిక సారధి కళాకారులు ప్రభుత్వ పథకాలను విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించాలి

* **తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ జి వెన్నెల**

హైదరాబాద్ ఎప్రిల్ 03 (సమయం న్యూస్) : గురువారం హైదరాబాదు రవీంద్రభారతిలో నిర్వహించిన డిపిఆర్ఓల సమన్వయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ మానస పుత్రిక పథకాలైన ఆరు పథకాలపై ప్రజలల్లో విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకునే విధంగా అధికారులు తగిన శ్రద్ధ చూపాలని తెలిపారు. సాంస్కృతిక సారధి కళాకారులు పతి నెల 25 రోజులు కార్యక్రమాలు చేయాలని, ఇందుకోసం ముందుగానే షెడ్యూల్ ఇవ్వాలని తెలిపారు. టి ఎస్ ఎస్ కళాకారులు, డిపిఆర్వో లు సమన్వయంతో పని చేయాలని అన్నారు. టి ఎస్ ఎస్ కళాకారులు క్షేత్ర స్థాయిలో మూరుమూల గ్రామాలలో సైతం ప్రదర్శనలు ఇవ్వాలని తెలిపారు. సమాజములో పేరుకుపోయిన. మూఢ నమ్మకాలపైన, సీజనల్ వ్యాధులు, వేసవిలో ఆరోగ్య సంరక్షణ చర్యలు, ఓటు హక్కు నమోదు వంటి ప్రదర్శనలు ఆకర్షణీయంగా ప్రదర్శన లు ఇవ్వాలని





తెలిపారు. ప్రభుత్వ పరంగా సాంస్కృతిక రంగాన్ని బలోపేతం చేస్తామని అన్నారు. డిపిఆర్వో లు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం కళాకారులు 25 రోజులు కచ్చితంగా కార్యక్రమాలు చేయాలని, అట్టి కార్యక్రమాలు డిపిఆర్వోలు పర్యవేక్షణ స్పష్టం చేశారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంపై విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని డిపిఆర్వో లకు సూచించారు. టీఎస్ఎస్ కళాకారులకు గతంలో కంటే గౌరవ వేతనం పెంచడం జరిగిందని తెలిపారు. కళాకారులు సద్వినియోగం చేసుకొని తమ ఆటపాటలతో ప్రజలకు చేరువ కావాలని తెలిపారు ముఖ్యమంత్రి పర్యటనలు. ఇతర విఐపి పర్యటనలో కళాకారులు పూర్తిస్థాయిలో ప్రభుత్వ పథకాలపై ప్రజలు నాకట్టుకోవాలని సూచించారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డా హరీష్ మాట్లాడుతూ ప్రభుత్వానికి కళ్ళు చెవులు సమాచార శాఖ అని అధికారులు బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ప్రపంచీకరణ వల్ల ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతుందని ఈ నేపథ్యంలో కళాకారులు కూడా సాంకేతికతను అందిపుచ్చుకోవాలని అన్నారు. సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాలని తెలిపారు. సాంస్కృతి సారథి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలుపై చేస్తున్న ఆటపాటల కార్యక్రమాలను ప్రతి జిల్లా నుండి ప్రతి రోజు యూట్యూబ్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. అధికారులు, టిఎస్ఎస్ కళాకారులు ప్రభుత్వ పథకాలను సంపూర్ణంగా అవగాహన కలిగి ఉండేందుకు క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో బాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, సమాచార శాఖ అదనపు డైరెక్టర్ డీఎస్ జగన్ సంధాన కర్తలు గా వ్యవహరించగా, ఆయా జిల్లాల డిపిఆర్వో లు, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి

* **పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**
* **దామెర మండలం ల్యాదెల్లలో ఏర్పాటు చేస్తున్న శిక్షణ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్**



హనుమకొండ ఏప్రిల్ 03 (సమయం న్యూస్): మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా మండలం ల్యాదెల్ల గ్రామంలో సాగునీటి పారుదల శాఖ భవనాలలో జిల్లా గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో వి హబ్ సహకారంతో ఏర్పాటు చేయనున్న పరకాల స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఎమ్మెల్యే, కలెక్టర్ సందర్శించారు. మహిళల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో నెలకొల్పాల్సిన మౌలిక వసతులు, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని గురించి ఏర్పాట్లను గురించి డిఆర్డీవో మేన శ్రీను, సంబంధిత శాఖల అధికారులను ఎమ్మెల్యే, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ త్వరలో ప్రారంభించనున్న మహిళల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో కావాల్సిన అన్ని వనరులు, సదుపాయాలను అధికారులు త్వరగా సమకూర్చాలన్నారు. మహిళలకు వివిధ ఉపాధి అంశాల గురించి తెలియ జేసేందుకు శిక్షణ కేంద్రంలో అనువుగా భవనం ఉండాలన్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో మహిళలు ఆర్థిక పురోగతిని సాధించేందుకు శిక్షణా కార్యక్రమాలు అందించే ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, ఆర్డీవో డాక్టర్ కె నారాయణ తహశీల్దార్ జ్యోతి వర లక్ష్మి సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి జీవిత ఖైదు శిక్ష

హన్మకొండ ఏప్రిల్03 (సమయం న్యూస్) : 2024 సంవత్సరంలో ఓ మైనర్ బాలిక పై అత్యాచారానికి పాల్పడి బాలిక గర్భం దాల్చిన సంఘటనలోని నిందితుడు గీసుకొండ మండలం, మనుగొండ గ్రామని చెందిన చాపర్తి సాంబయ్య (65) యావజ్జీవ కారాగార శిక్షను విధిస్తూ వరంగల్ ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జి. ప్రేమలతా రెడ్డి తీర్పును వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కీలకంగా నిలిచిన కేసు దర్యాప్తు అధికారి మామూనూర్ ఏసీపి తిరుపతి, అప్పటి స్టేషన్ ఇన్స్పెక్టర్ బాబూలాల్, పి పి రవికిరణ్, భరోసా సెంటర్ లీగల్ అడ్వైజర్ నీరజతో పాటు గీసుగొండ కోర్టు కానిస్టేబుల్ ను వరంగల్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

# నేడు పరకాలలో మెగా జాబ్ మేళా

**హనుమకొండ: ఏప్రిల్ 03 (సమయం న్యూస్) :** నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను శుక్రవారం పరకాల లోని లలిత కన్వెన్షన్ హాలులో నిర్వహిస్తున్నారు. ఈ మెగా జాబ్ మేళాకు 50 కి పైగా కంపెనీలు నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగాకాశాలను కల్పించేందుకు వస్తున్నాయి. ఈ మెగా జాబ్ మేళా ద్వారా 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. జీరో టూ పీజీ వరకూ నిరుద్యోగ యువతి యువకులు ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ మెగా జాబ్ మేళా నిరుద్యోగులకు ఒక సువర్ణ అవ కాశం అని పేర్కొన్నారు. పరకాల లలిత కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఈ మెగా జాబ్ మేళా ప్రారంభమవుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలను కల్పించేందుకే ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# సంపన్నుల బియ్యం పేదలకు పంపిణీ చేయడం కాంగ్రెస్ పార్టీ ఘనత

: **దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి.**
* **జోగిపేట గంజి మైదానంలో సన్న బియ్యం పంపిణీ నీ ప్రారంభించిన మంత్రి.**
* **చౌక ధరల దుకాణల ద్వారా పౌష్టికాలతో కూడిన నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ.**
* **మార్కెట్ కమిటీ మైదానంలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన మంత్రి.**



సంగారెడ్డి ఏప్రిల్ 03 (సమయం న్యూస్) : సంపన్నులు తినే సన్న రకం బియ్యాన్ని చౌక ధరల దుకాణాల ద్వారా రాష్ట్రంలోని నిరుపేద ప్రజలందరికీ పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం జోగిపేట గంజి మైదానంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో చౌక ధరల దుకాణాల ద్వారా నాసిరకం బియ్యం సరఫరా జరిగేది అని ఆ బియ్యాన్ని ప్రజలు ఎవరు తినేవారు కాదన్నారు. దీంతో నాసిరకం బియ్యం రీసైక్లింగ్ జరిగిందని ప్రాంతాలకు అమ్ముకునేవారని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సన్నధాన్యానికి క్వింటాల్కు రూ. 500 బోనస్ ఇవ్వడంతో పాటు రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుల వద్ద స్వర్ణ బియ్యం క్వింటాలకు రూ. 500 బోనస్ చెల్లించి సేకరించిందన్నారు. సేకరించిన ధాన్యాన్ని మర ఆడించి రాష్ట్రంలోని చౌక ధరల దుకాణాల ద్వారా లబ్ధిదారులు పంపిణీ చేసే పథకాన్ని ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయాణించినట్లు తెలిపారు. రాష్ట్రంలో సుమారు 2.85 కోట్ల మంది లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా పౌష్టికాలతో కూడిన ఎఫ్ ఆర్ కె సన్న రకం బియ్యం ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున 1,81,686 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రతినెల సర ఫరా చేస్తున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో 846 చౌక ధరల దుకాణాల ద్వారా 78,728 తెల్ల రేషన్ కార్డులు,, 26,115 అంత్యోదయ కార్డులు,100 అన్నపూర్ణ కార్డుల ద్వారా ప్రతినెల 12,32,274 లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలో నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని పౌష్టికాలతో కూడిన సన్న బియ్యం తిని ఆరోగ్యవంతంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతం కోసం దేశం డీలర్లు పౌరసరఫరాల రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాస ప్రయాసలకు ఓర్చి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ బియ్యం పంపిణీ వల్ల నిరుపేద ప్రజలకు సంపన్నుతిని సనరకం బియ్యం అందడంతో పాటు రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అందరు మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి పౌరసరఫరాల శాఖ డిఎం రాజేశ్వర్ అంబదాస్ ఆర్డీవో పాండు తదితరులు పాల్గొన్నారు.



# మాతా, శిశు మరణాలు నియంత్రించడమే అమ్మరక్షిత కార్యక్రమ లక్ష్యం

* **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.**

నిర్మల్ ఏప్రిల్03 (సమయం న్యూస్) : గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమ్మరక్షిత కార్యక్రమం అమలు తీరుపై వైద్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలల వారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నేటివరకు నమోదు చేసుకున్న గర్భిణులకు సంబంధించిన వివరాలు, వారిలోని ప్రమాదకర ఆరోగ్య స్థితి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గర్భస్థ మహిళల మరణాలు తగ్గించేందుకు ప్రత్యేకంగా అమ్మరక్షిత కార్యక్రమం ప్రారంభించామన్నారు. ప్రమాదకర ఆరోగ్య స్థితిని కలిగియున్న గర్భిణులకు తగిన మందులను ఇవ్వాలన్నారు. అంగన్వాడిల ద్వారా గర్భిణులకు నాణ్యమైన పోషకాహారం అందించాలన్నారు. ఎఎన్ఎం, ఆశాలు ఎప్పటికప్పుడు గర్భిణుల ఆరోగ్య స్థితిగతులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. వైద్యులు ప్రమాదకర ఆరోగ్య స్థితిని కలిగియున్న గర్భిణుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, జిల్లాలో గర్భిణుల, నవజాత శిశువుల మరణాలు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో రాజేందర్, వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాస్, సురేష్, సౌమ్య, రవీందర్ లు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులున్నారు.

# మెడికల్ హబ్ గా ఆంధోల్
## రాష్ట వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహ

* **మెడికల్, నర్సింగ్ కళాశాలల హాస్టల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి:**
* **వట్పల్లి, కంకోల్ PHC ల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష.**
* **సంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి సమీక్ష .**
* **వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా సమీక్షలో వెల్లడి.**



సంగారెడ్డి,ఏప్రిల్ 03 (సమయం న్యూస్) : సంగారెడ్డి మెడికల్ కళాశాల, ఆందోల్ నర్సింగ్ కళాశాల లోని హాస్టల్స్ నిర్మాణ పనులు వెంటనే పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వైద్య, ఆరోగ్య, ఇంజనీరింగ్ శాఖ అధి కారులకు దిశ నిర్దేశం. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో DMHO, TGM SIDC ఇంజనీరింగ్ అధి కారులు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, సంబంధిత శాఖల అధికారులతో వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు,నిర్మాణం పనుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ వైద్య శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంగారెడ్డి మెడికల్ కళాశాల ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో విద్యార్థుల వసతి గృహం నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తరగతి గదుల నిర్మాణం, అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయ భవనాల నిర్మాణ పనులు వెం టనే పూర్తి చేయాలన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అందోల్ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణంతో పాటు విద్యార్థుల వసతి గృహం నిర్మా ణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆందోల్ ను మెడికల్ హబ్ గా రూపొందించడంలో భాగంగా వట్పల్లి, కంకోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణం పనులు వెంటనే పూర్తిచేసి ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి, నిర్మాణ పనుల లో ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.



# త్వరలో నవ జాత శిశు కేంద్రం ప్రారంభం

: **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
* **త్వరలో నవ జాత శిశు కేంద్రం ప్రారంభం - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
* **మాతా శిశు ఆసుపత్రికి చేరుకున్న 35 లక్షల విలువ గల పరికరాలు**
* **మాతా శిశు ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి , ఏప్రిల్ 03:(సమయం న్యూస్): త్వరలోనే పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో నవ జాత శిశు కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. మాత శిశు సంరక్షణ కేంద్రంలో నవజాత శిశు కేంద్రం ఏర్పాటుకు వచ్చిన పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఐఓసిఎల్ సంస్థ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) క్రింద వార్మర్స్ ,డబుల్ సర్ఫర్ ఫోటో థెరపీ, ఆటోక్లేవ్ ,సక్షన్ అపారేటస్ బబ్ల్ సి పాప్ ,వెంటిలేటర్ ఇన్ఫ్యూశాన్ పంప్, సిరంజ్ పంప్ పోర్టబుల్ X రే వంటి పరికరాలను అందించారని కలెక్టర్ తెలిపారు. నవజాత శిశు కేంద్రం ఏర్పాటుకు అవసరమైన 35 లక్షల విలువ చేసే వివిధ వైద్య పరికరాలు మాత శిశు ఆసుపత్రికి చేరుకున్నాయని, వీటిని త్వరగా అమర్చి నవ జాత శిశు కేంద్రం ప్రారంభానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదే శించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలో శానిటేషన్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని చెప్పారు.

# మోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయండి

* **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ ఏప్రిల్ 03, (సమయం న్యూస్): ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనతో మోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో రెడ్కో జిల్లా మేనేజర్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, ఎల్ డి ఎం నరసింహమూర్తి, ఎస్ సి ట్రాన్స్కో శంకర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంమోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ కోసం జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేయబడిందన్నారు PM SG క్రింద మార్గదర్శకాలలో వివరించిన విధంగా, మోడల్ సోలార్ విలేజ్ కాంపోనెంట్‌ను సజావుగా అమలు చేయడానికి జిల్లా స్థాయి కమిటీ చర్చించి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 5,000 మంది పాపులేషన్ ఉన్న గ్రామపంచాయతీని గుర్తించి, ఆ గ్రామంలో ప్రతి ఇంటికి సోలార్ పవర్ ఏర్పాటు చేయడంతో పాటు, వీధిలైట్లు కూడా సోలార్ తో వెలిగే విధంగా చూడటం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలి యోజన అనేది భారతదేశంలోని గృహాలకు ఉచిత విద్యుత్తును అందించడం లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వ పథకం . ఈ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 15, 2024న ప్రారంభించారు. ఈ పథకం కింద, గృహాలకు వారి పైకప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీని అందిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# MOVIE TIME




## శ్రీలీల కెరీర్ ట్రాక్ తప్పడానికి కారణం అదేనా..?

టాకీస్: శ్రీలీల కెరీర్‌కి సరైన గైడెన్స్ లేదా..? వరసగా సినిమాలు చేస్తే చాలు అనుకుంటున్నారా..? కథ విషయంలో అస్సలు పట్టించుకోవట్లేదా..? కాంబినేషన్ బాగుండి.. రెమ్యునరేషన్ ఇస్తే చాలా..?ఈ మధ్య కాలంలో శ్రీలీల ఒకే చేసిన సినిమాలు చూస్తే ఈ డౌట్స్ ఎవరికైనా వస్తాయి. అసలు ఎందుకు కథల విషయంలో శ్రీలీల అస్సలు కేర్ తీసుకోవట్లేదు..?

నిజంగానే ఈ పాట శ్రీలీల కెరీర్‌కు బాగా సూట్ అవుతుందిప్పుడు. ఆమె సినిమాలను చూసాక ఫ్యాన్స్ కూడా ఇదే అడుగుతున్నారు.. మీ కెరీర్‌కు వాట్స్ హ్యాపెనింగ్ అని..! అదేదో రెమ్యునరేషన్ కోసమే సినిమాలు చేస్తున్నారేమో అనిపిస్తుంది ఈ మధ్య శ్రీలీల కెరీర్ చూస్తుంటే..! భగవంత్ కేసరి మినహాయిస్తే.. ఒక్కటంటే ఒక్క సినిమాలోనూ ఇంపార్టెన్స్ ఉన్న పాత్ర చేయలేదు ఈ బ్యూటీ.

శ్రీలీల సినిమాలో ఉన్నారంటే.. మూడు పాటలు.. అందులో డాన్స్ అన్నట్లు మారిపోయింది పరిస్థితి. కేవలం డాన్స్ కోసమే ఆమెను తీసుకుంటున్నారేమో అనిపిస్తుంది. స్కంద, ఆదికేశవ, ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్.. తాజాగా రాబిన్ హుడ్.. వీటిలో ఏ సినిమా కూడా శ్రీలీల కెరీర్‌కు ఉపయోగపడలేదు. పైగా ఎందుకిలాంటి రోల్స్ అనే క్వశ్చన్ కూడా వస్తుంది. చేసిన 8 సినిమాల్లో.. పెళ్లి సందడి, ధమాకా, భగవంత్ కేసరి మాత్రమే హిట్టు.. గుంటూరు కారం పర్లేదనిపించింది. మిగిలినవన్నీ ఫ్లాపే.

గ్యాప్ తీసుకున్నా పర్లేదు గానీ మంచి సినిమాలు చేయమంటున్నారు ఫ్యాన్స్. ప్రస్తుతం తెలుగులో ఉస్తాద్, మాస్ జాతర, అఖిల్ 6 సినిమాలతో బిజీగా ఉన్నారు శ్రీలీల. శివకార్తికేయన్ హీరోగా సుధా కొంగర తెరకెక్కిస్తున్న పరాశక్తి.

సినిమాతో తమిళంలోకి ఎంట్రీ ఇస్తున్నారు శ్రీలీల. ఈ సినిమాపై అంచనాలు బాగానే ఉన్నాయి. అలాగే హిందీలో కార్తిక్ ఆర్యన్ సినిమాలో నటిస్తున్నారు. ఈ రెండు సినిమాలు హిట్టైతే.. శ్రీలీల పక్క ఇండస్ట్రీల్లోనూ పాగా వేయడం ఖాయం. కానీ ఇప్పటికైనా కథల విషయంలో కేర్ తీసుకుంటేనే.. కెరీర్ గాడిన పడుతుంది.




టాకీస్: రిద్ధి కుమార్ ప్రధానంగా తెలుగు చిత్రాలలో పనిచేసే భారతీయ నటి. ఆమె 2018లో తెలుగు సినిమా లవర్ తో తొలిసారిగా నటించింది. కుమార్ క్యాండీ తో వెబ్‌లోకి ప్రవేశించింది. 2022లో హ్యూమన్ ఆమె ఓ సిరీస్‌లో కూడా కనిపించింది. ఈ ముద్దుగుమ్మ. ఎప్పుడు సోషల్ మీడియా యాక్టీవ్ గా ఉంటూ తన మూవీ విషయాలు, ఫోటోషూట్స్ ఆడమానులతో పంచుకుంటూ ఫిదా చేస్తుంది. అలాగే తాజాగా ఈ వయ్యారి భామా షేర్ చేసిన ఫోటోలను సోషల్ మీడియా తెగ వైరల్ చేస్తున్న కుర్రాళ్లు. రిద్ధి కుమార్.. లవర్ సినిమాతో చలన చిత్ర అరంగేట్రం చేసింది. రాజ్ తరుణ్ సరసన కథానాయకిగా ఈ మూవీలో అందం, అభినయంతో కట్టిపడేసింది. చాలా కాలం గ్యాప్ తీసుకున్న తర్వాత ప్రభాస్ నటించిన

## సొగసులో రంభకి.. అందంలో ఉర్వశికి పోటీ ఈ సొగసరి..

రాధేశ్యామ్ సినిమాలో కీలకపాత్రలో కనిపించింది రిద్ధి. రాధేశ్యామ్ సినిమాలో ఒక చిన్న పాత్రలు తలుక్కున మెరిసింది ఈ ముద్దుగుమ్మ. ఇందులో అర్చరీ ప్లేయర్ గా కనిపించింది. ఇక ఇప్పటివరకు మరో తెలుగు సినిమా చేయలేదు. ఈ బ్యూటికి అనుకున్నంతగా అవకాశాలు కూడా టాలీవుడ్ లో రావడం లేదు. అలాగే అటు మలయాళం లోనూ వరుస ఆఫర్స్ వస్తున్నాయి. తాజాగా ఈ బ్యూటీ లేటేస్ట్ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. కెరీర్ తొలినాళ్లలో ఈబ్యూటీ గ్లామర్ రోల్స్ చేసేందుకు అంతగా ఆసక్తి చూపించలేదు. దీంతో ఈ భామకు అవకాశాలు అంతగా రావడం లేదని టాక్ వినిపిస్తుంది. దీంతో ఇప్పుడు నెట్టింట ఓ రేంజ్ లో అలరిస్తుంది. వరుస ఫోటోషూట్స్ చేస్తూ గ్లామర్ ట్రీట్ ఇస్తుంది. కుర్రకారు మతులు పోగొడుతుంది ఈ బాలీవుడ్ బ్యూటీ. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కిస్తున్న రాజా సాబ్ సినిమాలో ఓ ముఖ్య పాత్రలో నటిస్తుంది ఈ వయ్యారి భామ. ఎప్పుడు సోషల్ మీడియా యాక్టీవ్ గా ఉంటూ తన మూవీ విషయాలు, ఫోటోషూట్స్ ఆడమానులతో పంచుకుంటూ ఫిదా చేస్తుంది. అలాగే తాజాగా ఈ వయ్యారి భామా షేర్ చేసిన ఫోటోలను సోషల్ మీడియా తెగ వైరల్ చేస్తున్న కుర్రాళ్లు.

## హిట్-3లో కార్తీ ఎంట్రెన్స్



**టాకీస్:** అగ్ర కథానాయకుడు నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమాలో తమిళ నటుడు కార్తీ అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. కొందరు ఏమో కార్తీ నానితో కలిసి కనిపిస్తాడని ప్రచారం చేస్తుండగా.. మరికొందరు కార్తీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించవచ్చని అంటున్నారు. 'హిట్ 3' క్లైమాక్స్ లో కొత్త హీరో ఎంట్రీ ఇస్తాడని ఆ హీరో పాత్రలోనే కార్తీ రాబోతున్నాడని.. ఇది 'హిట్ 4' కి లీడ్ ఇస్తుందని కూడా టాక్ నడుస్తుంది. కాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక హిట్ 3 విషయానికి వస్తే.. క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు. కన్నడ బ్యూటీ- శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఆ మధ్య రిలీజ్ చేసిన హిట్ 3 -ట్రైలర్ విశేషంగా ఆకట్టు-కుంది. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గా వచ్చిన హిట్ 3 -ట్రైలర్ అందరిని ఆశ్చర్యపరించింది. నేచురల్ స్టార్ కాస్త మోస్ట్ వైలెంట్ స్టార్‌గా మారాడనే కామెంట్స్ వినిపించాయి.




## తమన్నాకు బాలీవుడ్ మరో బంపర్ ఆఫర్..

టాకీస్: స్పెషల్ సాంగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోతున్నారు తమన్నా. ఓవైపు హీరోయిన్‌గా వరస సినిమాలు చేస్తూనే.. మరోవైపు స్పెషల్ సాంగ్స్ కూడా చేస్తూనే ఉన్నారు. పైగా తమన్నా అప్పియరెన్స్ ఈ సినిమాలకు కలిసొస్తుంది కూడా. స్త్రీ 2 కోసం బాలీవుడ్‌లో ఫస్ట్ టైమ్ స్పెషల్ సాంగ్ చేసారు తమన్నా.. అది ఇండస్ట్రీ హిట్ కావడంతో ఈమెకు ఆఫర్స్ క్యూ కడుతున్నాయిప్పుడు. స్త్రీ 2 తర్వాత తమన్నా బాలీవుడ్ కెరీర్‌కు రెక్కలొచ్చాయి. సినిమాల కంటే ఎక్కువగా మా సినిమాలో ఒక్క పాట చేయండి ప్లీజ్ అనే ఆఫర్స్ ఎక్కువైపోయాయి ఈమెకు. తాజాగా రైడ్ 2లోనూ అదిరిపోయే స్పెషల్ సాంగ్‌కు సిద్ధం అవుతున్నారు తమన్నా. అజయ్ దేవ్‌గన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో రితేష్ దేశ్‌ముఖ్ విలన్‌గా నటిస్తున్నారు. రవికుమార్ గుప్తా తెరకెక్కిస్తున్న రైడ్ 2 మే 1న విడుదల కానుంది. కంటెంట్ ఓరియెంటెడ్‌గా సాగే ఈ సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేయబోతున్నారు.. ఆమెతో పాటు హనీసింగ్ కూడా కనిపించబోతున్నారని తెలుస్తుంది. ఇక తెలుగు విషయానికి వస్తే సంపత్ నంది కథ, స్క్రీన్ ప్లే అందిస్తున్న ఓదెల 2 సినిమాతో బిజీగా ఉన్నారు తమన్నా. ఏప్రిల్ 17న విడుదల కానుంది ఈ చిత్రం.

**టాకీస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సినీ నటి పూజా హెగ్డే దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి ఆమె రాహుకేతు సర్ప దోష నివారణ పూజలు చేశారు. అనంతరం శ్రీ వాయు లింగేశ్వర స్వామి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక దేవిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అనతి కాలంలోనే దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించిన ఈ అమ్మడుకి ఇప్పుడు తెలుగు సినిమాలలో అవకాశాలు తగ్గాయి. ఎంత త్వరగా తెలుగులో మార్కెట్ వచ్చిందో అంతే త్వరగా తన ఫేమ్ కూడా పోగొట్టుకుందని చెప్పాలి. హెగ్డే దాదాపు రెండున్నరేళ్ల నుంచి తెలుగు సినిమాలో కనిపించలేదు. ఇక ఇలా తెలుగు సహా సౌత్ సినిమాల్లో కనుమరుగు అయిపోయింది అనుకున్న పూజా హెగ్డే, మళ్ళీ ఇపుడు వరుస సినిమాలు లైన్ లో పెట్టింది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న 'రెట్రో' లో హీరోయిన్ గా కనిపిస్తుంది. అలాగే, రజినీకాంత్ 'కూలీ' సినిమాలో పూజా స్పెషల్ సాంగ్ చేయనుంది. రాఘవ లారెన్స్ 'కాంచన 4' మూవీలో కూడా నటించనున్నట్లు సమాచారం.

## రాహుకేతు పూజలో పాల్గొన్న పూజాహెగ్డే



అలాగే హిందీలో కూడా ఓ మూవీ చేస్తోంది. అయితే అవకాశాలు వచ్చాయి కానీ అవి ఎంతవరకు హిట్ అనేది విడుదల అయిన తర్వాత తెలుస్తుంది. దీంతో తాజాగా ఈ అమ్మడు తన కెరీర్ కోసం ప్రత్యేక పూజలో పాల్గొంటుంది. తాజాగా ఇవాళ పూజా హెగ్డే తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్ని స్వామి, అమ్మవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. దర్శనం అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు శేష వస్త్రం తో సత్కరించి, వేద ఆశీర్వచనాలు... తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net
Mobile No. 98660 19778, 89789 60131.